గుణము పొడుపు
లక్షలాదులు సుపయోగించు
సాధారణము పాకెట్టు తీపు ఉప్పు
సంజీవ గూడు దంతపొడి
I.O.L.ఔషధయుక్తమైనది: పంటనంకటములను అణచును
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అల్ట్రామంటెక్ సరముల బలవృద్ధి టానిక్
ఉజిలారా ఆరోగ్యమును వృద్ధిపరచును
జుంగామలక తైలము
సోల్ ఏజంట్లు: యునైటెడ్ కేమిస్ట్ మదరాసు: సౌదరాబాదు: విజయవాడ బెంగుళూరు.
మా స్టాకిస్టులుగా ఉండుట మీకిష్టమేనా ?

VISALAANDHRA Phone No. 15301 ఉదయం *** Regd. No. H/VJ47

విశాలాంధ్ర

70481

1898 నుండి ప్రసిద్ధి గాంచినది
పండిత్. డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (స్త్రీ) లిమిటెడ్ 100 జి.వి.నాయుడు రోడ్ మదరాసు.17

సంపుటి 26 సంచిక 148 | విజయవాడ 22—9—76 బుధవారం | 6 పేజీలు 25 పైసలు

విస్తృతవ్యాప్తిలో లెనిన్ రచనలు

మాస్కో, సెప్టెంబరు 21

అనువాద సంఖ్యలో లెనిన్ రచనల ప్రసరణలో ప్రథమ స్థానం ఆక్రమిస్తూ వున్నాయి ఈ విషయాన్ని 81 దేశాలలో సేకరించిన 'యునెస్కో' వారి సమాచారం తెలుపుతూ వుంది. ఈ సమాచారాన్ని బట్టి సోవియట్ రాజ్య వ్యవస్థాపకుని గ్రంథాలు, వ్యాసాలు 336 అనువాదాలు 1973లో ప్రచురింపబడినాయి.

సోవియట్ క్రామిక ప్రజాపీఠం లెనిన్ రచనలను విస్తారంగా తర్జుమా చేస్తున్నారు. గత ఒక్క సంవత్సరంలోనే లెనిన్ రచనలు 397 ప్రచురణలు, 18,828.000 ప్రతులలో ప్రచురింపబడినాయి. సోవియట్ రాజ్యాధికార కాలంలో లెనిన్ రచనలు 102 సోవియట్ విదేశీ భాషలలో ప్రచురింపబడినాయి.

లెనిన్ సంపూర్ణ గ్రంథావళి సోవియట్ యూనియన్‌లో పదుసార్లు ప్రచురింపబడినాయి. ఐదవ సంస్కరణం ప్రచురించిన లెనిన్ సంపూర్ణ గ్రంథావళి 55 సంపుటాల్లో 1958-1965 సంవత్సరాలలో వెలువరించబడింది. రెండు మార్లు అదనంగా అచ్చు వేసినప్పటికీ అనాటికి సరిపోలేదు అందువల్ల గత సంవత్సరం నుంచి మూడవ సంస్కరణం అదనంగా అచ్చు పని ప్రారంభమయింది.

ఈ సంపూర్ణ గ్రంథావళిలో దాదాపు 9 వేల రచనలు, వ్యాసాలూ వున్నాయి వాటిలో సగభాగం గతంలో ప్రచురించబడిన ప్రచురణలలో చేరనివి. తొలిసారి 1070 రచనలు ప్రచురింపబడినాయి. ఇప్పటి వరకూ అందరికీ తెలిసిన లెనిన్ సాహిత్య రచనలూ, ఉత్తరాలు నన్నింటిని 1981 కల్లా ప్రచురణ పూర్తి చేయాలని సోవియట్ ప్రచురణ కర్తలు ప్లాను చేస్తున్నారు.

లెనిన్ జీవితమూ, రచనలపై పరిశోధన చేస్తున్న పరిశోధకులు, వెయ్యికి పైగా ఆయన వ్యాసాలూ చిత్తు ప్రతులూ, ఉపన్యాసాలూ ఉత్తరాలూ పెట్రోగ్రాములూ యిప్పటి దాకా కనిపించ లేదని పేర్కొన్నారు.

[illegible] రచనల సేకరణ, ప్రచురణ బాధ్యత వహిస్తున్న సోవియట్ పార్టీ కేంద్ర కమిటీకి చెందిన మార్క్సిజం - లెనినిజం ఇనిస్టిట్యూట్ భాండాగారంలో దాదాపు 3,000 లెనిన్ పత్రాలు వున్నాయి.

సిటీబస్సులలో రెండు వరుసల స్టాండింగ్ ప్యాసింజర్లు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 21

విజయవాడ సిటీబస్సులలో రెండు వరుసలు స్టాండింగ్ ప్యాసింజర్లు నిల్చుటకు అనుమతి యిచ్చే విషయాన్ని పరిశీలించగలమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య వెల్లడించారు.

తమకు అరిగిన సన్మానానికి జవాబు చెపుతూ శ్రీ హనుమయ్య యీ విషయాన్ని తెలిపారు. సిటీ బస్సుల ఓనర్లు సన్మాన పత్రం సమర్పిస్తూ పైమేరకు ఒక విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో సిటీబస్సుల సంఖ్యను పెంచవలసిన అవసరం వున్నదని అయితే రోడ్ వెడల్పు తక్కువ దృష్ట్యా యిందుకు ఆటంకం కలుగుతున్నదన్నారు.

ఏపీ రూట్లలో ఎక్కువ బస్సులు వేయటానికి అవకాశం వున్నదో పరిశీలించి అందుకు వీలుగా ఆ రూట్లలో రెండువరుసల స్టాండింగ్ ప్యాసింజర్లను అనుమతించగలమని మంత్రి హామీ యిచ్చారు.

"బ్యాంక్ ఆఫ్ ఇండియా" దృక్పథంలో మార్పు

మద్రాసు, సెప్టెంబరు 21

జాతీయం చెయ్యబడిన "బ్యాంక్ ఆఫ్ ఇండియా" తనకా బ్యాంకుగా మారేందుకు కృషి చెయ్యాలని బ్యాంకు చైర్మన్ శ్రీ వి. ఏ. షా తెలిపారు.

బ్యాంకుల జాతీయకరణ అనంతరం వెనుకబడిన ప్రాంతాలకే సరిమిమై యున్నటువంటి ఈ బ్యాంకు సుమారు 100 బ్రాంచీలను గ్రామీణ, సెమీ - అర్బన్ ప్రాంతాల్లో నెలకొల్పింది.

అత్యధిక ప్రజలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రస్తుతం బ్యాంకు సంకల్పించిందని శ్రీ షా నేడు పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రస్తుతం పెద్ద బ్రాంచీలతో పని చేస్తోందని ఆయన తెలిపారు.

పామ్, స్టెర్లింగ్‌కు సంబంధించి రూపాయి విలువ హెచ్చింపు

బొంబాయి సెప్టెంబరు 21

నిటికీ పౌండ్ స్టెర్లింగుకు సంబంధించి రూపాయి మారక విలువను పెంచారు. ఈ పెంపుదల నేటినుండి అమలులోకి వస్తుంది సంవత్సర కాలంలో పౌండ్ స్టెర్లింగుకు సంబంధించి చిన్న రూపాయి మారకం విలువను పెంచటం ఇది ఏడవసారి పౌండ్ స్టెర్లింగుకు గుణకం ప్రకటించిన రూపాయి మారకం రేటును మిడిరేటు) రు 15 40 లుగా రిజర్వ్ బ్యాంకు నిర్ణయించింది. గత మే 19 నుండి తగ్గించిన రేటు రు 16 లుగా వుంది.

ఈ దుర్వార్త మే 29 తరువాత రూపాయి మారకం విలువ నాలుగు శాతం పెరిగింది.

గత సంవత్సరం సెప్టెంబరు 25 న చేసిన పౌండ్‌తో రూపాయి సంబంధాన్ని తగ్గించుటకు చేసినట్టు పౌండుకు సంబంధించి రూపాయి విలువ రు. 18 41 లుగా నిర్ణయించారు.

రిజర్వ్ బ్యాంకు నేటినుండి ప్రకటించిన రేట్లు క్రింది విధంగా వున్నాయి.

కొనుగోలు రేటు రు.100 లకు 6 4725 పౌండ్లు

అమ్మకం రేటు రు. 100 లకు 6 4725 పౌండ్లు.

రెండు నెలలలోగా మంగళగిరి టైర్ల ఫ్యాక్టరీకి ప్రధానిచే శంకుస్థాపన

రవాణా శాఖ మంత్రి శ్రీ హనుమయ్య వెల్లడి : బస్సు స్టాండులలో రిటైరింగ్ గదుల నిర్మాణం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 21

మంగళగిరివద్ద నెలకొల్పబడిన టైర్ల ఫ్యాక్టరీకి రెండు నెలలలోగా ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య నేడిక్కడ వెల్లడించారు.

శ్రీ హనుమయ్యకు కాంగ్రెసు సదస్సు కార్యదర్శి శ్రీ కొల్లి పావన్ నేడిక్కడ సన్మానం జరిగింది సన్మానసభలో శ్రీ హనుమయ్య ప్రసంగిస్తూ టైర్ ఫ్యాక్టరీ స్థాపనకు సంబంధించిన ఆర్థిక సమస్యలు పరిష్కారమయ్యాయని వెల్లడించారు. స్థాపనకు సంబంధించి ఎలాంటి అనుమానాలకు తావులేదన్నారు.

ఫ్యాక్టరీకి స్థాపనకు దాదాపు రు. 25 కోట్ల వ్యయం కాగలదన్నారు. ఇందులో ఆర్.టి.సి.కి 51 శాతం, మిగతా ప్రభుత్వానికి వాటాలు వుంటాయన్నారు. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీచేత శంకుస్థాపన చేయించాలని ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు.

ఆర్. టి. సి చే రిటైరింగ్ గదులు

విజయవాడ జిల్లా ప్రధాన కేంద్రాలలోని బస్సు స్టాండులలో ప్రయాణీకులసౌకర్యార్థం రిటైరింగ్ గదుల నిర్మాణాన్ని ఆర్.టి.సి. చేపట్టనున్నట్లు వెల్లడించారు. బస్సుస్టాండ్‌లలో వీటిని నిర్మిస్తారని. దీనివలన ప్రయాణీకులకూ బాలా యిబ్బందులు తొలగగలదని అన్నారు.

జారీ రవాణాలైసెన్సు ప్రభుత్వమే నిర్ణయించాలన్న విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలించగలదన్నారు యజమానులు. అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి ఒక నిర్ణయాన్ని తీసుకొనగలమన్నారు. మంజూరయిన జాతీయ పర్మిట్లలో యింకా 50 లారీలు రోడ్డుపై నాలెడన్నారు. మరో 250 పర్మిట్లను కేంద్రం మంజూరు చేయాల అవసరం వున్నదన్నారు.

సభకు అధ్యక్షత వహించిన రోడ్డు భవనాలశాఖమంత్రి శ్రీ తమ్మలోజు వెంకట్రావు ప్రసంగిస్తూ రవాణా సంస్థాన్ని పూర్తిగా రోడ్డు అభివృద్ధికి కేటాయించగలమని హామీ యిచ్చారు. మరో రెండు సంవత్సరాలలో మరో 1400 మైళ్ళ పొడవున జాతీయ రహదారిని రెండు వాహనాలు పోయే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.

శ్రీ కొల్లి పావన్ ప్రసంగిస్తూ కార్మికుల అభివృద్ధి, వైద్యసౌకర్యాలమీద దృష్టి సారించవలసిన ప్రమాదాలు తగ్గించవలసిన అవసరాన్ని కార్మికులపట్ల మానవతాదృష్టితోవ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో లారీ ఓనర్సు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పెనమలూరి శేషయ్య, కోశాధ్యక్షులు శ్రీ డి. రామారావు, శ్రీ అక్కినేని భాస్కరరావు, ఆంధ్రప్రదేశ్ మోటారు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యర్రదనపూడి గోపాలబ్రహ్మం వేదిక నలంకరించారు.

రాష్ట్ర లారీ ఓనర్సు అసోసియేషన్ తరపున శ్రీ పి. శేషయ్య, కృష్ణాజిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్ తరపున శ్రీ బోయపాటి నాగేశ్వరరావు విజయవాడ ఓనర్సు అసోసియేషన్ తరపున శ్రీ కె. ఆర్. మోహనరావు, ఆటో ఇండస్ట్రియల్స్ తరపున శ్రీ వి. ప్రభాకరావులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు తెలుపుతూ మెమొరాండాలు సమర్పించారు. ఆంధ్రమోటారు వర్కర్స్ అసోసియేషన్ తరపున శ్రీ యస్. వి. ఆర్. విఠల్ ప్రసంగించారు. కృష్ణా జిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కడియాల సాంబశివరావు ప్రాగతం చెప్పారు. శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు వందన సమర్పణ చేశారు.

రు. 50 కోట్ల చేనేత వస్త్రాల కొనుగోలుకు నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 21

రాష్ట్రంలో ఉత్పత్తి చేయబడే చేనేత వస్త్రాలలో ప్రతి సంవత్సరం రు 50 కోట్ల విలువ గల వస్త్రాలను కొనుగోలు చేయడానికి రాష్ట్ర టెక్స్‌టైల్ అసోసియేషన్ సమాయత్త నిర్ణయించింది.

సెప్టెంబరు 16 వ తేదీ సమావేశ మయిన సమాయ్య పై మేరకు ఒక నిర్ణయం చేసి ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి, చేనేత మంత్రికి తమ తీర్మానాన్ని మెమొరాండం రూపంలో అందజేశారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 150 కోట్ల రూపాయల విలువగల చేనేత వస్త్రాలు ఉత్పత్తి చేయబడుతున్నాయి. ప్రభుత్వ యిప్పటి వరకూ 50 కోట్ల రూపాయల విలువగల వస్త్రాలకి మార్కెటింగ్ అవకాశాలను సృష్టించ గలిగింది.

వర్తకులు ఏర్పరచుకొన్న ఈ సమాయ్య ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్తంగా పదివేల వరకు ఇట్టలు దుకాణాలు వుంటాయి. ప్రతి సంవత్సరం దాదాపు 300 కోట్ల రూపాయల విలువయిన బట్టల వ్యాపారంచేసే వీరు ఇప్పటివరకు నామమాత్రంగా 10, 15 శాతం వరకు చేనేత వస్త్రాల వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

ప్రస్తుతం కొనసాగించే చేనేత బట్టల వ్యాపారానికి రు. 50 కోట్ల విలువగల వస్త్రాలక

విశాలాంధ్ర

1976 సెప్టెంబరు 22 బుధవారం

సహకార సంఘాలు

అత్యవసర వస్తువుల కృత్రిమకొరత, కల్తీ, ధరల పెరుగుదల వంటి సాంఘిక రుగ్మతలను, చెడుగులను నివారించి, స్వార్థపర వర్గాల, దోపిడీ వర్గాల, ప్రయివేటువ్యాపారుల ఆటకట్టించడంలో సహకార సంఘాలు విశిష్టమైన సేవ చేయడానికి ఎంతో అవకాశం వుంది. అలాగే గ్రామీణప్రాంతాలలో భూస్వామ్యవర్గాల వడ్డీ వ్యాపారుల యినుప గుప్పిళ్ళలో నలిగిపోతున్న రైతాంగాన్ని, మధ్యతరగతి ప్రజలను ఆదుకోవడంలో సహకార ఉద్యమం యిన్నాళ్ళుగా కృషి చేస్తున్నది.

సహకార సంఘాలు దాదాపు అన్ని ఉత్పత్తి రంగాలకు విస్తరించి సేకరణ, సక్రమ పంపిణీలను సమర్థవంతంగా నిర్వహించిన నాడు వినిమయదారులకు ఎంతో మేలు చేకూరుతుంది. ఈ ఉద్దేశ్యంతోనే ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో అత్యవసర వస్తువుల సక్రమ పంపిణీకి అధికధర ప్రాముఖ్యత యివ్వబడింది బలహీనవర్గాలకు రుణాల పంపిణీ దగ్గరనుండి నిత్య జీవితావసర వస్తువులను సకాలంలో సహేతుకమైన ధరలకు అందచేయడం లాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మహిళా సూపర్ బజార్లతో సహా అనేక పంపిణీ మార్గాలను అన్వేషిస్తున్నారు.

కానీ భారతదేశంలాంటి సువిశాలమైన, దాదాపు 60 కోట్ల మంది జనాభాగల దేశంలో సహకార ఉద్యమం యింకా నాలుగు చెరగులకూ విస్తరించవలసి వుంది. ఇంకా గ్రామీణ స్థాయికి అల్లుకు పోవాల్సిన ఆవశ్యకత వున్నది. సహకార సంఘాల విశేష ప్రాధాన్యత గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీనుండి అనేక మంది జాతీయ నాయకులు నరోరావంటి శిబిరాలలో ప్రసంగిస్తున్నారు.

ఇటీవల శ్రీమతి ఇందిరాగాంధీ ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాస్తూ సహకార రంగాన్ని పటిష్టం చేయడానికి, పునర్వ్యవస్థీకరించడానికి అనేక సూచనలు చేశారు. అలాగే అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాలలో అందరికీ నిర్బంధంగా సభ్యత్వం యివ్వడం, వెనుకబడినవర్గాలకు యితోధిక ప్రాతినిధ్యం యివ్వడం, భూస్వామ్య, తదితర దోపిడీవర్గాల పట్టును తగ్గించడం లాంటి చర్యలను తీసుకొన్నాయి.

రాష్ట్ర సహకార మార్కెటింగ్ సంస్థలు, వ్యవసాయ పరపతి సంఘాలు, చేనేత సహకార సంఘాలు, సహకార పంచదార మిల్లులు దగ్గరనుండి క్రిందిస్థాయి వరకువున్న సహకార సంఘాలు, వస్తువుల కొనుగోలు, పంపిణీ, రుణాల మంజూరువంటి విషయాలలో బలహీన వర్గాలను ఆదుకొంటూ వినిమయదారుల ప్రయోజనాలను సంరక్షిస్తూ కొంత కృషిని చేస్తున్నాయి. కానీ ఆహారధాన్యాల, యితర నిత్యజీవితావసర వస్తువుల వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని మధ్యదళారీల బెడద నివారించిన నాడు, 'సేకరణ - పంపిణీ' యంత్రాంగాన్ని పకడ్బందీగా నిర్వహించినప్పుడు యీ సహకార సంఘాలపాత్ర యింకా బృహత్తరంగా వుండగలదు.

సహకార సంఘాల్లో అవినీతి, ఆశ్రిత పక్షపాతం, నిధుల దుర్వినియోగం లాంటి చర్యలకు పాల్పడుతున్న సంఘ వ్యతిరేక శక్తుల్ని బహిర్గతం చేయడం, ప్రజా ధనాన్ని సద్వినియోగం చేయడం, నిత్య జీవితావసర వస్తువులు నిరాఘాటంగా పంపిణీ జరిపించడంవంటి ప్రధాన కర్తవ్యాలలో సహకార సంఘాల సభ్యులను, యితర వినిమయదారులను చైతన్యవంతంగా చేయడానికి ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న రాష్ట్రాల సహకార యూనియన్ల ప్రధాన కార్యనిర్వాహక వర్గ, సహకార విద్యాధికారుల వార్షిక మహాసభ తగు నిర్ణయాలుచేసి కార్యక్రమం అమలు జరుపడం అవసరం.

ఆఫ్రికా ఖండంలో సి. ఐ. ఎ. విద్రోహ కలాపాలు

ఒకనాడు చీకటి ఖండంగా ఈసడించబడిన ఆఫ్రికా ఖండం నేడు నవ జాగృతికి నిలయమైంది నవ నీతినమ్మి, చిరదాస్యాన్ని, పడదలించుకొని నవజీవన పథంలో నయనించడానికి ఆయత్తమైంది. అయితే యీ నవ జాగృతిని అడుగులోనే అంతం చేసి, ఆఫ్రికా దేశాలను తమ పాదాక్రాంతం చేసుకోవాలని ఉవ్విళ్లూ వస్తూన్న సామ్రాజ్యవాదులు మాత్రం తమ నీచ యత్నాలను, అమానుష కృత్యాలను విరమించలేదు విన్న మొన్నటి అంగోలా విముక్తి అనంతరం నేడు దక్షిణాఫ్రికా, రొడీషియాల్లో స్వాతంత్ర్య సమరజ్వాల కార్చిచ్చులా జ్వాలించి శ్వేత జాతి దురహంకారులనూ, వారికి మహాబాహు పోషకులైన అమెరికా, బ్రిటిష్ సామ్రాజ్యవాద, గుత్త ఇజేరులనూ వణికిస్తూ దహించివేస్తూ వుంది.

ఈ సమరజ్వాలను చల్లార్చడానికి వారు ఎంత అమానుష దమనకాండకూ, రక్త పాతానికి ఒడిగట్టినా ఉపయోగం లేదని తెలిసిపోతూ వుంది.

వియ్నా ప్రపంచంలో దాన కింద నీరులా ప్రవహించి, దేశాధినేతలనే కొనివేసి, అధిపత్యం కాకపోతే వారిని హత్య చేసి అమెరికా సామ్రాజ్యవాదానికి ప్రాణప్రతిష్ఠ చేయడానికి తంతనం కట్టుకొన్న అమెరికా గూఢచారి సంస్థ కార్యకలాపాలను సర్వ ప్రపంచమూ ఈసడిస్తూవుంది. అమెరికా సెనేట్ కమిషన్ విచారణలోనే వెల్లడైన యీ సంస్థ కార్యకలాపాలు. అమెరికా పరువు ప్రతిష్ఠను మంట గలిపినా, అది తన విద్రోహకార్యాలనుమాత్రం కట్టిపెట్టలేదు.

ఈ సంస్థ ఆఫ్రికా ఖండంలో కొనసాగిస్తున్న దాడుల, కృత్యాలను, అమెరికా సెనేట్ కమిషన్ విపేడికను బట్టేయూద్దాం.

లుముంబా హత్య

కాంగో స్వాతంత్ర్య యోధుడు పాట్రిస్ లుముంబను హత్య చేయించింది. సి ఐ ఎ. 1960 లో అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ సహోదార్లు లుముంబను తుదముట్టించడానికి ప్రత్యక్ష చర్యలు అవసరమని చెప్పారు. దీనితో 1960 శరదంలో యీ బాధ్యత యిద్దరు ప్రత్యేక సి. ఐ. ఎ. ఏజెంట్లకు అప్పగించబడింది. లుముంబా హత్యకు అప్పటి అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ స్వయంగా ఆజ్ఞలనుజారీ చేశాడనడానికి కాంగోకు మృత్యు విషాల సరఫరా జరిగింది.

ఈ విష ప్రయోగ యత్నాలు విఫలం కావడంతో 1961 జనవరిలో లుముంబను అమానుషంగా హత్యచేశారు.

సి ఐ ఏ ఏజెంట్లు అంతర్జాతీయావిరుద్ధ ఏజెన్సీ మునుగులో అనేక దేశాల్లో తమ కార్యకలాపాలను నిరాటంకంగా కొనసాగిస్తూ వున్నారని అమెరికా పార్లమెంటు సభ్యుడు డి. ప్రేజర్ బట్టబయలు చేశాడు.

ఒక్క లుముంబా హత్యతోనే సి ఐ ఏ. మిన్నకుండలేదు. నూనె వనరులు అపారంగల నైజీరియాలో తమ కాబడ్డాలతో బయాఫ్రాను వృష్ఠించాలని ప్రయత్నించింది. గినియాలో జోక్యం చేసుకుంది. హత్యలు తిరుగుబాట్లు, ఎన్నికలనే కాదుముడు చేయడము, లంచాలు గుప్పించి మనుషులను కొనడం, తప్పుడు ప్రచారం-అవన్నీ సి ఐ. ఏ కార్యకలాపాలే. వీటన్నింటిని అమెరికా ప్రభుత్వం, ఖండా నగ్గా చెప్పాలంటే అమెరికా అధ్యక్షుడు, అతని విదేశాంగమంత్రి, అతని సహోదరులూ అమోదముద్ర వేసేవి.

—శిరీష్.

నవలోని అమెరికా రాయబార కార్యాలయంలో దౌత్య అధికారిగా పని చేసిన జుష్ యిటీవల సి ఐ ఏ. అధిపతిగా నియమింపబడటంతో హవానా ప్రజా వీక దిగ్భ్రాంతి చెందారు. అంటే జుష్ అనాడు హవానలో సి ఐ ఏ కుట్రలకు ఆజ్యపడ్డుగా వున్న వాడేగదా.

లైబీరియా, కెన్యాలలో హత్యలు

లైబీరియా ఆర్థికమంత్రి ఎస్. బోర్డర్డు 1975 ఎప్రిల్ 1వ తేదీన విచిత్ర పరిస్థితిలో మృతిచెందాడు. అయన లైబీరియా దేశాధ్యక్షుని పోదయుడు కూడా. లైబీరియాలో అమెరికా గుత్త పెట్టుబడులను దోపిడ్డు వ్యతిరేకించాడు దేశంలోని విదేశీ వ్యాపార సంస్థలన్నింటినీ జాతీయం చేయడానికి పథకాన్ని రూపొందిస్తూవున్నాడు. అందుకే సి. ఐ ఏ ఏజెంట్లు అతన్ని అడ్డుకొంగించారు.

కెన్యా పార్లమెంటు సభ్యులు కారి ఉకిని సి ఐ ఏ. 1975 మార్చిలో హత్య చేయించింది. ఇది బయటపడి కారి రక్షణ అయ్యే వరకి, అమెరికన్ విదేశాంగశాఖ ఉపమంత్రి జేమ్స్ కెన్యా నాయకులకో చర్చించి, వద్దన్నా చేయడానికి నైరోబీ వరకెగెత్తుకుని వచ్చాడు.

ఈ మూడే సి.ఐ.ఏ ఏజెంటు, ఆఫ్రికా వ్యవహారాలు చూసే అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రిగా నియమింపబడడాన్ని 1975 ఫిబ్రవరిలో అడిస్‌అబాబాలో జరిగిన ఆఫ్రికా ఏకైక్యంగా పనిచేయించే కార్యక్రమం పెద్ద ఎత్తున సాగుతూ వుంది.

ఘనా తిరుగుబాటు

1966లో ఘనాలో తిరుగుబాటు జరిపింది. ఎన్. క్రూమా ప్రభుత్వాన్ని కూలద్రోయించింది సి ఐ ఏ దీనిని గురించి డేవిస్ వ్రాశాడు "పారిటికస్" యిలా రాసింది. "1965 లో ఆఫ్రికాలో సి. ఐ ఏ. పథకాల సంఖ్య 40కి చేరింది. వీరందరూ అమెరికా పైశాచిక గూఢచారి కాల మాజీ సభ్యులు. అడిస్ అబాబా - నైరోబీ, దార్ ఎస్. సలాంలలో పనిచేసిన వారు. 1966 ఫిబ్రవరిలో ఎన్ క్రూమా ప్రభుత్వం కూలద్రోయబడింది. ఇది సి. ఐ ఏ. కార్య ఫలితం. అది నడయంలో నైజీరియాలో యుద్ధంప్రారంభింపబడింది, బయాఫ్రా సంక్షోభంలో సి ఐ ఏ, కల్నల్ ఆజుక్వాను పనుకుంటింది. పోర్చుగీసు వలస ప్రాంతాలనుండి అతనికి ఆయుధాలను సరఫరా చేసింది."

—శిరీష్.

కాంగోమంత్రి, అతని సహోదరులూఅమెరికా ముద్రవేసి. యీ నీచ కృత్యాలను కొనసాగించడానికి కోట్లాది డాలర్లను సి.ఐ.ఏ. అధీనంలో వుంచుతున్నారు.

21 ఆఫ్రికా దేశాలలో గూఢచారి,విద్రోహ కార్యలను కొనసాగిస్తున్న 76మంది సి ఐ ఏ ఏజెంట్ల పేర్లను ప్రెస్ సర్వీస్ 'లిబరేషన్' ఇటీవల ప్రచురించింది. ప్రత్యేకించి హవానా, డైరెక్టరేట్ సి ఐ. ఏ. ఏజెంట్లు అత్యధికంగా వున్నారని ఈ సర్వీస్ పేర్కొన్నది, ఇథియోపియా శత్రువర్తి హెయిలి సెలాసీని కూలద్రోసిన తరువాత సి. ఐ. ఏ. తన కేంద్రాన్ని ఇథియోపియా నుండి లైబీరియాకు మార్చింది, ఆఫ్రికాలో సి. ఐ. ఏ. ఘాతుకాలను సమన్వయం చేస్తూ, కొద్దరుకూన్న పారిపోలాని ఆదుకుంటు అమెరికా రాయబార కార్యాలయోద్యోగుల పేర్లను పైతం 'లిబరేషన్' పత్రిక బయట పెట్టింది.

ఆఫ్రికా దేశాలనుండి తిరుగుప్రయాణం కట్టే ఏజెంట్లు పారిపోతూ అగి, తమ పాప కార్యాలను పారిపోతూ అమెరికన్ రాయబార కార్యాలయానికి నివేదించి మరీ వెళతారు. ఆఫ్రికా దేశాల నుండి అమెరికాకు ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్ళే విద్యార్థులనూ, పాంకేతిక ప్రవీణులనూ కొనివేసి, వారు స్వదేశాలకు వెళ్ళిన తరువాత సి. ఐ. ఏ. తన కేంద్రాన్ని ఇథియోపియా నుండి లైబీరియాకు మార్చింది, ఆఫ్రికాలో సి. ఐ. ఏ. ఘాతుకాలను సమన్వయం చేస్తూ, కొద్దరుకూన్న పారిపోలాని ఆదుకుంటు అమెరికా రాయబార కార్యాలయోద్యోగుల పేర్లను పైతం 'లిబరేషన్' పత్రిక బయట పెట్టింది.

ఆఫ్రికా దేశాలనుండి తిరుగుప్రయాణం కట్టే ఏజెంట్లు పారిపోతూ అగి, తమ పాప కార్యాలను పారిపోతూ అమెరికన్ రాయబార కార్యాలయానికి నివేదించి మరీ వెళతారు. ఆఫ్రికా దేశాల నుండి అమెరికాకు ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్ళే విద్యార్థులనూ, పాంకేతిక ప్రవీణులనూ కొనివేసి, వారు స్వదేశాలకు వెళ్ళిన తరువాత సి. ఐ. ఏ. తన కేంద్రాన్ని ఇథియోపియా నుండి లైబీరియాకు మార్చింది, ఆఫ్రికాలో సి. ఐ. ఏ. ఘాతుకాలను సమన్వయం చేస్తూ, కొద్దరుకూన్న పారిపోలాని ఆదుకుంటు అమెరికా రాయబార కార్యాలయోద్యోగుల పేర్లను పైతం 'లిబరేషన్' పత్రిక బయట పెట్టింది.

ఘనా తిరుగుబాటు

1966లో ఘనాలో తిరుగుబాటు జరిపింది. ఎన్. క్రూమా ప్రభుత్వాన్ని కూలద్రోయించింది సి ఐ ఏ దీనిని గురించి డేవిస్ వ్రాశాడు "పారిటికస్" యిలా రాసింది. "1965 లో ఆఫ్రికాలో సి. ఐ ఏ. పథకాల సంఖ్య40కి చేరింది. వీరందరూ అమెరికా పైశాచిక గూఢచారి కాల మాజీ సభ్యులు. అడిస్ అబాబా - నైరోబీ, దార్ ఎస్. సలాంలలో పనిచేసిన వారు. 1966 ఫిబ్రవరిలో ఎన్ క్రూమా ప్రభుత్వం కూలద్రోయ బడింది. ఇది సి. ఐ ఏ. కార్య ఫలితం. అది నడయంలో నైజీరియాలో యుద్ధంప్రారంభింపబడింది, బయాఫ్రా సంక్షోభంలో సి ఐ ఏ, కల్నల్ ఆజుక్వాను పనుకుంటింది. పోర్చుగీసు వలస ప్రాంతాలనుండి అతనికి ఆయుధాలను సరఫరా చేసింది."

ఘనాలోని అమెరికా రాయబార కార్యాలయంలో దౌత్య అధికారిగా పని చేసిన జుష్ యిటీవల సి ఐ ఏ. అధిపతిగా నియమింపబడటంతో ఘనా ప్రజా వీక దిగ్భ్రాంతి చెందారు. అంటే జుష్ అనాడు ఘనాలో సి ఐ ఏ కుట్రలకు ఆజ్యపడ్డుగా వున్న వాడేగదా.

లైబీరియా, కెన్యాలలో హత్యలు

లైబీరియా ఆర్థికమంత్రి ఎస్. బోర్డర్డు 1975 ఎప్రిల్ 1వ తేదీన విచిత్ర పరిస్థితిలో మృతిచెందాడు. అయన లైబీరియా దేశాధ్యక్షుని పోదయుడు కూడా. లైబీరియాలో అమెరికా గుత్త పెట్టుబడులను దోపిడ్డు వ్యతిరేకించాడు దేశంలోని విదేశీ వ్యాపార సంస్థలన్నింటినీ జాతీయం చేయడానికి పథకాన్ని రూపొందిస్తూవున్నాడు. అందుకే సి. ఐ ఏ ఏజెంట్లు అతన్ని అడ్డుకొంగించారు.

కెన్యా పార్లమెంటు సభ్యులు కారి ఉకిని సి ఐ ఏ. 1975 మార్చిలో హత్య చేయించింది. ఇది బయటపడి కారి రక్షణ అయ్యే వరకి, అమెరికన్ విదేశాంగశాఖ ఉపమంత్రి జేమ్స్ కెన్యా నాయకులకో చర్చించి, వద్దన్నా చేయడానికి నైరోబీ వరకెగెత్తుకుని వచ్చాడు.

ఈ మూడే సి.ఐ.ఏ ఏజెంటు, ఆఫ్రికా వ్యవహారాలు చూసే అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రిగా నియమింపబడడాన్ని 1975 ఫిబ్రవరిలో అడిస్‌అబాబాలో జరిగిన ఆఫ్రికా ఏకైక్యంగా పనిచేయించే కార్యక్రమం పెద్ద ఎత్తున సాగుతూ వుం

భూమిగరిష్ట పరిమితి చట్టంపై హైకోర్టు తీర్పు పర్యవసానాలు : ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళన

ఇంతవరకు లక్షాయాభై వేల సభ్యత్వం చేర్పింపు

హైదరాబాదు, సెప్టెంబరు 21

భూపరిమితిచట్టంపై హైకోర్టు తీర్పు వల్ల ఏర్పడిన తీవ్ర పరిణామాల విచారించేందుకు తర్వాత తీసుకోవలసిందిగా రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షుడు బేర్ల, ఆహ్వానితుల సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మిగులు భూములను ప్రభుత్వం తక్షణమే స్వాధీనంచేసుకొని పేదలకు పంపిణీ చేయాలని కోరింది.

ఈ సమస్యపై వెంటనే పథకం, సమావేశాలను జరిపి, ప్రజాభిప్రాయాన్ని పేర్కొనేందుకు ప్రభుత్వానికి పెద్ద గ్రామాలు, కార్యదర్శుల ద్వారా విజ్ఞాపనలు పంపాలని నిర్ణయించింది.

పేదల దుఃఖాలను రద్దుచేస్తూ వెంటనే చట్టాన్ని తీసుకరావలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండు చేసింది.

ఈనెల 13న హైదరాబాదులో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యల్లమందా రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ కొండ్రు సుబ్బారావు, పార్లమెంటు సభ్యులు శ్రీ వై. సుశ్వరరెడ్డి ప్రసంగిస్తూ ఇటీవల కాలంలో నిర్వహించిన కార్యక్రమాలను, సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవలసిన అవసరాలను వివరించారు.

కౌలిరేట్లు పెంపు, బంజరు పట్టాల పాదన, ఇళ్ళస్థలాల పట్టాలు, తదితర అంశాలపై వివిధ జిల్లాలలో జరిగిన కృషిని సమావేశంలో సమీక్షించారు.

ఇంకతూములు, చెరువు గర్భాలు, వనికిరాని చెరువులను విడగొట్టుట, పౌరెస్టు బంజర్లకు పట్టాల తదితర సమస్యలపై ఎదురౌతున్న చిక్కులను సమావేశం చర్చించింది. ఈ అంశాలపై రాష్ట్రస్థాయి ప్రత్యేక మహాసభను జరపాలని నిర్ణయించింది.

వివిధ జిల్లాలలో ఇంతవరకు లక్ష 50 వేల మందిని సంఘ సభ్యులుగా చేర్పించబడినట్లు సమావేశంలో తెలుపబడింది. ప్రదేశ్ కేంద్రానికి 60 వేల సభ్యత్వానికి డబ్బు అందింది.

సభ్యత్వ ఉద్యమాన్ని నెలాఖరులోగా పూర్తిచేయవలసిందిగానూ, కార్యకర్తలంతా చురుకుగా కదలి తమతమ కోటాను పూర్తి చేసి గ్రామ గ్రామాన సంఘ నిర్మాణం చేయవలసిందిగానూ సమావేశం పిలుపునిచ్చింది.

ఇంతవరకు కరీంనగర్ జిల్లాలో 20 వేలు, కృష్ణాజిల్లాలో 11 వేలు, గుంటూరుజిల్లాలో కి వేలు, ఎస్వీపు గోదావరి 20 వేలు, తూర్పు గోదావరి 11 వేలు, ప్రకాశం 15 వేలు, మెదక్ 4 వేలు, వరంగల్ 10 వేలు, మహబూబ్‌నగర్ 3 వేలు, ఖమ్మం 10 వేలు, హైదరాబాదు 3 వేలు నుగిలిన సభ్యత్వం ఇతర జిల్లాలలోను చేర్పించబడింది.

కడప నుండి తమిళనాడుకు 50 టన్నుల సెనగనూనె

కడప, సెప్టెంబరు 20

కడప జిల్లా నూనె ఉత్పత్తిదారుల అసోసియేషన్ తమిళనాడుకు 50 టన్నులు, ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర జిల్లాలకు మరొక 50 టన్నులు పేరు సెనగనూనెను మిల్లు ధర కిలో రు 6.85 కి సరఫరా చేయడానికి నిర్ణయించింది.

గత శనివారం ఇక్కడ జరిగిన అసోసియేషన్ సమావేశం ఇటీవల సవరించిన విద్యుత్ రేట్లు మిల్లర్లకు ఇబ్బందికరంగా పరిణమించాయని, ఆ రేట్లను సవరించాలని విద్యుత్ బోర్డుకు విజ్ఞప్తి చేసింది.

ఇటీవల "స్నేహబాల" మాసపత్రిక నిర్వహించిన అందాలపోటీలో బహుమతులు పొందిన చిలకలూరిపేట చిరంజీవులు హిమబిందు, బాబి, వీరిద్దరూ స్థానిక డాక్టర్ కందిమళ్ళ జయమ్మ నాగాయణమూర్తిగారల పిల్లలు బహుమతి ప్రదానం ప్రఖ్యాత సినీనటులు శ్రీ శోభన్ బాబు చేశారు.

సర్రా శ్రీరామమూర్తి ఎన్నిక

అద్దంకి తాలూకా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా

అద్దంకి, సెప్టెంబరు 20

అద్దంకి తాలూకా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నికలు ఈ నెల 10 వ తేదీన జరిగాయి. కమిటీ అధ్యక్షులుగా శ్రీ సర్రా శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ కొల్లిపర లక్ష్మీసుబ్బారాయుడు ఎన్నికయ్యారు. మొత్తం 12 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు.

అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ అధ్యక్షతన సన్మానసభ జరిగింది.

సమావేశంలో స్థానిక ఎం. ఎల్. ఎ. శ్రీ దాసరి ప్రకాశం, కొరిశపాడు పంచాయతి సమితి మాజీ అధ్యక్షులు శ్రీ మారెడ్డి రామచంద్రారెడ్డి సంతమాగులూరు పంచాయతి సమితి మాజీ అధ్యక్షులు శ్రీ చింతా వీరయ్య, అద్దంకి తాలూకా వెనుకబడిన తాలుకా సంఘం అధ్యక్షులు శ్రీ బాలసుందరం అద్దంకి వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు అధ్యక్షులు శ్రీ యర్రం వెంకటరామిరెడ్డి, చింతలూడు సర్పంచ్ శ్రీ కె. వెంకటసుబ్బారావు ఉత్తర అద్దంకి మున్సబు శ్రీ కె. వాసయ్య, మార్కెటింగ్‌లో కమిటీ కార్యదర్శి శ్రీ సత్యనారాయణలు ప్రసంగించారు.

అనంతరం నూతన అధ్యక్షులు శ్రీ సర్రా శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఎదవీబాధ్యతల నిర్వహణలో అందరి సహకారాన్ని కోరారు. మార్కెటింగ్ సొసైటి మాజీ అధ్యక్షులు వై ఆర్ వందన సమర్పణ చేశారు.

శ్రీ బి. పెదమాసయ్య అల్పాహార విందు చేశారు. (ఎ.పి.)

విశాఖపట్నంలో గొర్రెతోళ్ళ శుద్ధి కర్మాగారం

హైదరాబాద్, సెప్టెంబరు 21

మేక గొర్రెల తోళ్ళను శుద్ధిచేసే కర్మాగారం నెలకొల్పుటకు విశాఖపట్నం చెందిన శ్రీ యం. సుభాష్‌చంద్రబోసుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది.

సంవత్సరానికి 10.50 లక్షల తోళ్ళను తయారు చేయడం జరుగుతుంది.

ఈ కర్మాగారంలో దాదాపు 175 మందికి ఉపాధి లభిస్తుంది.

విశాఖజిల్లా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు సంకల్పం

విశాఖపట్నం, సెప్టెంబరు 21

గిరిజనులు ముఖ్యంగా గిరిజన మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చేందుకు విశాఖపట్నం జిల్లాలో గిరిజన ప్రాంతాలలో సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజన్సీ సహాయంతో అనేక పరిశ్రమలు నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

గిరిజన సహకార కార్పొరేషన్ ద్వారా కోడి ఆకుల విక్రయానికి అవకాశాలు కల్పించేందుకు ఎలమిక్కి గిరిజన జిల్లాలలో ఒక్కొక్క మహిళా సహకార సంఘాన్ని ఏర్పరచాలని కూడా ప్రభుత్వం భావిస్తోంది. వీటికి గిరిజనాభివృద్ధి ఏజన్సీ పెట్టుబడి పెడుతుంది. ఒక్కొక్క సహకార సంఘంలో కనీసం 100 మంది గిరిజన మహిళలకు ఉపాధి లభిస్తుంది.

పప్పుల పరిశ్రమకు అత్యంత ముఖ్యమైన సింధెడి ఆయిల్ తయారీకి ఉపయోగించే గడ్డిని అరకువద్ద 100 హెక్టార్లలో పెంచాలని పరిశ్రమల శాఖ ప్రతిపాదించింది.

నాపాదహిల్‌లో సాల్ట్ కాంప్లెక్స్

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ సహకారంతో శ్రీకాకుళం జిల్లాలోని నాపాదహిల్‌లో రు. 50 లక్షలతో నిర్మిస్తున్న సాల్టుకాంప్లెక్స్ కిరణపద్ధతిలో రు. 70 లక్షలతో నిర్మిస్తున్న ఫ్రెస్ట్ అండ్ కర్మాగారాలు వచ్చే 10 నెలలో ప్రారంభం కావచ్చునని అధికార వర్గాలు తెల్పాయి.

సాల్టు కాంప్లెక్స్ సమీపంలో రు. 30 లక్షలతో కాస్టిక్ సోడా కర్మాగారం నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లైసెన్సు మంజూరు చేసింది.

ఆంధ్రాయూనివర్సిటీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, సెప్టెంబరు 21

ఆంధ్రా యూనివర్సిటీచే 1976 మేనెలలో గుంటూరు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్‌లో నిర్వహించబడిన యీ దిగువ పరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నెంబర్లక్రింద యివ్వబడ్డాయి.

ఎం. ఎ. డిగ్రీ పరీక్ష

బ్రాంచ్ IV ఏన్షియంట్ హిస్టరీ అండ్ అర్కియాలజీ IV సెమిస్టర్ (సెమిస్టర్ సిస్టం క్రింద)

పస్టు క్లాసు: 61 62

సెకండ్ క్లాసు: 55 56 58 63 64 65 66 69 70

ఆంధ్రా యూనివర్సిటీచే 1976 జులైలో సెమిస్టర్ సిస్టంక్రింద వాల్తేరులోని ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ (వైస్సు అండ్ సైన్సు లజీ) లో నిర్వహించబడిన ఈ దిగువ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నెంబర్లక్రింద యివ్వబడ్డాయి.

ఎం. ఎస్. సి. డిగ్రీ పరీక్ష

(సెమిస్టర్ సిస్టం క్రింద)

మెటియొరొలజీ

ఫైనల్

డిస్టింక్షన్‌తో పాసుకాని : 7430106

పాసుకాను : 7430105, 108, 111.

సెకండ్‌క్లాసు : 7430104 110

పి. సి. డిప్లొమాయిన్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్

సెకండ్ సెమిస్టర్

పాసుకాను: 2 3 4 6 7 8 9 10 11

సెకండ్ క్లాసు: 1

5, 12 నెంబర్లుగల అభ్యర్థుల పరీక్ష ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి.

ఎం. ఇ. డిగ్రీ పరీక్ష

ఫోర్త్ సెమిస్టర్

మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్

మెషిన్ డిజైన్ (ఎన్. ఆర్)

పాసుకాను : 16 17

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు : 15

నిత్యజీవితావసర వస్తువుల ధరల స్థిరీకరణకు కృషి

శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి వెల్లడి

ఒంగోలు, సెప్టెంబరు 21

ప్రకాశంజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి అధ్యక్షులు శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డిని నామినేట్ చేసిన అనంతరం ఈనెల 20 వ తేదీన ఆయన ఆ పదవి స్వీకరించిన సందర్భంగా గుంటూరుజిల్లా డిస్ట్రిక్ట్ గ్రోయర్స్ అండ్ క్యూరర్స్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ అధ్యక్షులు శ్రీ కాటిపల్లి చక్రారెడ్డి అభినందన సభ ఏర్పాటు చేశారు.

మాజీ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ బి. వి. యల్. నారాయణ సభకు అధ్యక్షత వహించారు.

జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి అధ్యక్షులు డైరెక్టర్లు వేదిక నలంకరించారు.

శ్రీ టి చక్రారెడ్డి స్వాగతం పలుకుతూ సహకార సంస్థలపై ప్రజలకు మంచి అభిప్రాయులేదనికాని అధ్యక్షపదవి పరిస్థితి అనంతరం సహకార సంస్థలయొక్క ప్రయోజనం ఏమిటో ప్రజలకు అర్థమవుతుందన్నారు.

శ్రీ గుండ్లాపల్లి ఆదినారాయణ మాట్లాడుతూ అడ్డదుగుగా పడిపున్న పేద ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా యీ సంస్థను నడపాలని కోరారు.

అగ్రికల్చరల్ మార్కెటింగ్ సొసైటి చైర్మన్ శ్రీ శ్యాంగరపు శేషాచామనాయుడు శ్రీ అడిపూడి వెంకట సుబ్బారావు, శ్రీ దేవరపల్లి పోలిరెడ్డి, శ్రీ టి. రామచంద్రావులు కూడా మాట్లాడారు.

ఒంగోలు కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ అధ్యక్షులు శ్రీ యం. డి కాశం సాహెబ్ శ్రీ వెంకటేశ్వరరెడ్డి జీవిత విశేషాలు సభకు తెలియ జేశారు.

అనంతరం శ్రీ వెంకటేశ్వరరెడ్డిమాట్లాడుతూ అనంతవరాల నియ్యం, నిత్యజీవితావసర వస్తువుల ధరలను మార్కెటింగ్ నిలకడ చేయుటకు యీ మార్కెటింగ్ సొసైటి కృషి చేయగలదని హామీ యిచ్చారు.

శ్రీ దండూరి వెంకటేశ్వర్లు వందన సమర్పణతో సభ ముగిసింది.

యీ సన్మాన సభ పూలమాలలు లేకుండా జరిగింది. ఇటీవల శ్రీ జలగం వెంకటరావు ప్రకటించిన తదుపరి జిల్లాలో యీ విధంగా జరగడం యిదే మొదటిసారి.

అదే రోజు ఉదయం 11 గంటలకు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి ఇప్పటి వరకు బాధ్యత వహించిన డిప్యూటీ రిజిస్ట్రారు మార్కెటింగ్ సొసైటి శ్రీ ఎ ఎల్. నారాయణ శ్రీ వెంకటేశ్వరరెడ్డికి బాధ్యత వప్పగించారు. (పి. ఎ)

ఇళ్ళస్థలాలకై ఎస్.ఎఫ్.ఐ

వరంగల్, సెప్టెంబరు 21

ప్రకాశంజిల్లా చీరాల తాలూకా వరంగల్‌లో వెనుకబడిన వర్గాల సమావేశం యిటీవలి శ్రీ మోలిశెట్టి పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. ఇదివరకే అంకాల ఆర్థిక కార్యక్రమములో పేదలకు ఉపయోగపడే అంశములను గురించి శ్రీయుతులు తులసి వెంకటేశ్వర్లు, హనుమంతు సామేలు, కంభం రాజారావు, దేవరపల్లి ఇస్రాయిలు, గద్దే యాకోబుగార్లు మాట్లాడినారు. అనంతరం పదుచూరు హరిజన శ్రేష్ఠులకు, మరియు వెనుకబడిన తాలుకాకు ఇండస్ట్రియలు వెంటనే మంజూరు చేయవలసినదిగా ప్రకాశం జిల్లా కలెక్టరు గారిని కోరుతూ తీర్మానించారు అనంతరం నూతన సంవత్సర కార్యవర్గాన్ని యీ క్రింది జాబితా యొప్పుకొనారు. అధ్యక్షులుగా శ్రీ మోలిశెట్టి పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా శ్రీ దేవరకొండ సర్లయ్య, కార్యదర్శిగా శ్రీ పాలపర్తి వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శిగా శ్రీ దేవరకొండ విజ్ఞాలు, ప్రజా కళగా శ్రీ కుంటా ఆనందరావు, మరో ఆరుగురు గల కమిటీ సభ్యులుగా యెన్నుకొన్నారు.

మేదర వారికి ఆర్థిక సహాయం

ఇల్లెందు, సెప్టెంబరు 20

ఖమ్మం జిల్లా ఇల్లెందు పట్టణంలో అనాదిగా పింగరేణి కంపెనీ వారికి బొగ్గు మోయుటకు వనికి వచ్చే వెదురు బుట్టలు అల్లి కంపెనీ వారికి అమ్ముకొని 16 కుటుంబాలవారు జీవిస్తున్నారు. వీరిలో చాలగా కొడుకులున్నప్పుడు తగినంత వెదురు దొరుగుటవలన విద్య చేసుకొనుటకు పెట్టుబడి లేక కుటుంబ ధరణకు కొనుక్కొని జీవనోపాధి పెళ్ళుబడుతూ వచ్చారు. ప్రస్తుతం స్థానిక పరిశ్రమ ప్రధానాధికారి శ్రీ వి. యల్. నరసింహారావు వారికి చాలగా వెదురు దొరుకుతున్నప్పుడు కొంత విద్య చేసుకొనుటకు వీలుగా ఒక పథకం తయారు చేసి, పెట్టుబడికొరకు తలకు రు. 2000 లు చొప్పున మొత్తం రు. 32 వేలు స్థానిక స్టేటుబ్యాంకు మంచి రుణాలు ఇప్పించారు. దీని వలన యీ 16 కుటుంబాల పేదలకు రెట్టింపు జీతం వచ్చుచున్నదగినది.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల అమలుకు ఎ జిల్లా కలెక్టరు

నెల్లూరుజిల్లా కలెక్టరుచే

నెల్లూరు, సెప్టెంబరు 19

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను ప్రాధాన్యతగా అమలు చేయాలని నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ సి. ఆదినారాయణ ఈ నెల 10వ తేదీన జిల్లాపరిషత్ హాలులో జరిగిన సమావేశంలో జిల్లా అధికారులకు, ఎ డి ఓలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లాలో నెలకు 4 వేల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించాలన్నదిలక్ష్యంగా నిర్ణయించారని, అధికారులు కుటుంబనియంత్రణపాటించి ఈ కార్యక్రమంలో మార్గదర్శకంగా నిలవాలని అన్నారు.

వన మహోత్సవం క్రింద జిల్లాలో అక్షరాలక్షలు నాటబడుతాయని అన్నారు.

జాతీయ పౌరుల ఉద్యమం ప్రాంతీయ డైరెక్టరీ శ్రీ టి. ఎస్. మూర్తి, ఆరోగ్య వైద్య పర్యవేక్షణ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ యస్. సుబ్బారావులు చిన్నమిత్రాల పౌరుల జాతీయ జనాభా విధానాన్ని గురించి ప్రసంగించారు.

నర్సరీ వారికి ఆర్థిక సహాయం

శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి వెల్లడి

ఒంగోలు, సెప్టెంబరు 21

ప్రకాశంజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి అధ్యక్షులు శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి నామినేట్ చేసిన అనంతరం ఈనెల 20 వ తేదీన ఆయన ఆ పదవి స్వీకరించిన సందర్భంగా గుంటూరుజిల్లా డిస్ట్రిక్ట్ గ్రోయర్స్ అండ్ క్యూరర్స్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ అధ్యక్షులు శ్రీ కాటిపల్లి చక్రారెడ్డి అభినందన సభ ఏర్పాటు చేశారు.

మాజీ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ బి. వి. యల్. నారాయణ సభకు అధ్యక్షత వహించారు.

జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి అధ్యక్షులు డైరెక్టర్లు వేదిక నలంకరించారు.

శ్రీ టి చక్రారెడ్డి స్వాగతం పలుకుతూ సహకార సంస్థలపై ప్రజలకు మంచి అభిప్రాయులేదనికాని అధ్యక్షపదవి పరిస్థితి అనంతరం సహకార సంస్థలయొక్క ప్రయోజనం ఏమిటో ప్రజలకు అర్థమవుతుందన్నారు.

శ్రీ గుండ్లాపల్లి ఆదినారాయణ మాట్లాడుతూ అడ్డదుగుగా పడిపున్న పేద ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా యీ సంస్థను నడపాలని కోరారు.

అగ్రికల్చరల్ మార్కెటింగ్ సొసైటి చైర్మన్ శ్రీ శ్యాంగరపు శేషాచామనాయుడు శ్రీ అడిపూడి వెంకట సుబ్బారావు, శ్రీ దేవరపల్లి పోలిరెడ్డి, శ్రీ టి. రామచంద్రావులు కూడా మాట్లాడారు.

ఒంగోలు కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ అధ్యక్షులు శ్రీ యం. డి కాశం సాహెబ్ శ్రీ వెంకటేశ్వరరెడ్డి జీవిత విశేషాలు సభకు తెలియ జేశారు.

అనంతరం శ్రీ వెంకటేశ్వరరెడ్డిమాట్లాడుతూ అనంతవరాల నియ్యం, నిత్యజీవితావసర వస్తువుల ధరలను మార్కెటింగ్ నిలకడ చేయుటకు యీ మార్కెటింగ్ సొసైటి కృషి చేయగలదని హామీ యిచ్చారు.

శ్రీ దండూరి వెంకటేశ్వర్లు వందన సమర్పణతో సభ ముగిసింది.

యీ సన్మాన సభ పూలమాలలు లేకుండా జరిగింది. ఇటీవల శ్రీ జలగం వెంకటరావు ప్రకటించిన తదుపరి జిల్లాలో యీ విధంగా జరగడం యిదే మొదటిసారి.

అదే రోజు ఉదయం 11 గంటలకు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి ఇప్పటి వరకు బాధ్యత వహించిన డిప్యూటీ రిజిస్ట్రారు మార్కెటింగ్ సొసైటి శ్రీ ఎ ఎల్. నారాయణ శ్రీ వెంకటేశ్వరరెడ్డికి బాధ్యత వప్పగించారు. (పి. ఎ)

దేశమంతటా సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

దేశంలో సహకార సంఘాలను పునర్వ్యవస్థీకరించి జేయడానికి ప్రస్తుతం కృషి జరుగుతోంది. కొన్ని నెలల క్రితం ముఖ్యమంత్రులకు బ్రాసిన లేఖలలో ప్రధాన మంత్రి చేసిన సూచనల ననుసరించి ఈ చర్యలు తీసుకోబడుతున్నాయి.

సహకార సంఘాలను పునర్నిర్మించడం, ముఖ్యంగా గ్రామీణ స్థాయిలలో బలహీన సంఘాలను రద్దుచేయడం, వ్యయం కక్తిపై అదారపడగల్గిన సంఘాలలో విలీనం చేయడం, లేదా రద్దుచేయడం రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యలలో ఒకటని జాతీయ స్థాయిలో సమాచార జరిగిన సర్వేలో వెల్లడైంది.

పునర్వ్యవస్థీకరించినసంఘాలలో నిర్వహణ సామర్థ్యాన్ని కల్పించేందుకు ఈ సంఘాలకు జీతంపై పూర్తికాలం పనిచేసే మేనేజర్లను, కార్యదర్శులను నియమించడం జరుగుతోంది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో గ్రామీణ కుటుంబాల నన్నించిన సహకార సంఘాల పరిధిలోకి తీసుకురావడానికి కృషి జరుగుతోంది. ఈ సంఘాలలో అనేకమంది పాల్గొనేలా తొలగించేందుకుకూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

20 అంకాల కార్యక్రమం మెరుగులో సమాజంలోని బలహీనవర్గాల అభ్యున్నతికి తోడ్పడేందుకు సహకార సంఘాలు అనేక చర్యలు తీసుకున్నాయి. వీటిలో రుణ కార్మికులకు, అపోటాకా రైతులకు రుణాల నివ్వడం, చేనేత కార్మికులకు బలహీన వర్గాలవారికి సహకార సంఘాలను నెలకొల్పడం మొదలైనవి వున్నాయి.

ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభించేందుకు హర్యానాలో సహకార పారిశ్రామిక కేంద్రాల పని విధానాన్ని క్రమబద్ధం చేయడం జరిగింది.

పిల్కువుప్పుత్తి రాష్ట్రమైన కర్నాటకలో 118 నిరీ కల్పరల్ కమ్ పార్మార్స్ సహకార సంఘాలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకారాన్ని రూపొందించింది.

పుదుచ్చేరిలో గత ఆరు నెలలో రిజిష్టర్డ సహకార సంఘాల ద్వారా 33 పైకిరీ రిక్షాలు, 10 ఆటో రిక్షాలు యివ్వడం జరిగింది.

1974,75 లో గుజరాత్‌లో చిన్న వర్తకులు, ఉద్యోగాలు చేసుకునే వారికి పట్టణ సహకార బ్యాంకులు రు. 182 కోట్ల రుణాలను మంజూరు చేశాయి.

సహకార సంఘాలను పునరుజ్జీవింపజేయడానికి తీసుకున్న అనేక చర్యలలో వ్యవసాయ పరపతి సంఘాలలో అందరికీ సభ్యత్వం కల్పించడం, ఆర్థికాలు జరగకుండా చెక్కులు వర్తకులకు ప్రవేశపెట్టడం సంఘాల పత్రాలకు పరిపాలన రుణాలను మంజూరు చేసేందుకు పరికరాలను సిద్ధం చేయడంవంటివి వున్నాయి.

సామాజిక మార్పు, అభివృద్ధికి సహకార సంఘాలను ఒక సాధనంగా తయారు చేయాలన్నదే వీటి పునర్నిర్మించడంలో ప్రధానోద్దేశ్యం.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 28 380 సహకార సంఘాలు పని చేస్తున్నాయి. వీటిలో 14877 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలున్నాయి.

సహకార సంఘాలు వ్యయం కక్తిపై ఆధారపడేటట్లు చేయడానికి తప్పని సంతృప్తికరంగా నిర్వహించబడుతున్నాయి.

శ్రీ ఐ. సుబ్రహ్మణ్యం మృతి

నెల్లూరు, సెప్టెంబర్ 21

"నగర జ్యోతి" గోడ వార్తాపత్రికసంపాదకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం గత 15 రోజులుగా అస్వస్థులైన కారణంగా ఈ నెల 19న మరణించారు.

ఆయన వయస్సు 75 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో యిక్కడి ప్రముఖ గోడ వార్తాపత్రిక దారిప్రాత్మక పాత్రను నిర్వహించింది.

బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై వ్యతిరేకంగా ఆ రోజుల్లో యిది మాత్రమే ప్రధాన వార్తాపత్రికగా ఎదిగేసింది. ఆయన దాదాపు 50 సంవత్సరాలు ఈ పత్రికలో కృషి చేశారు. స్వాతంత్ర్యోద్యమంపైపు పలువురి వుత్తేజితుల్ని చేశారు కూడా.

నెల్లూరు వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ కార్యదర్శి ఆయన మృతికి సభ్యతాపం వ్యక్తంచేస్తూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

జర్నలిస్టులు శ్రీయుతులు వెన్నెలగంటి రామచంద్రయ్య, ఆర్. యల్. రెడ్డి, ఏ. వి. రెడ్డి తదితరులు ఆయన కు శ్రద్ధాంజలి ఘటించారు.

కె. విజయరమేష్‌కు పి. హెచ్. డి.

విశాఖపట్నం, సెప్టెంబర్ 21

ఆంధ్రా యూనివర్సిటీ వారు శ్రీమతి కొండలి విజయ రమేష్‌కు జువాలజీలో పి. హెచ్. డి. డిగ్రీని బహూకరించారు.

ఎరువుల వినియోగాన్ని పెంచేందుకు 50 జిల్లాల ఎంపిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

వచ్చే రాబీ సీజనులో ముమ్మరంగా ఎరువుల వినియోగం ఉద్యమాన్ని చేపట్టడానికి కేంద్ర వ్యవసాయ, ఇరిగేషన్ మంత్రిత్వ శాఖ దేశంలోని వివిధప్రాంతాలలో 50 జిల్లాలు ఎంపిక చేసింది.

చిన్న రైతులు, అభివృద్ధి ఏజెన్సీ కార్యక్రమాలు అమలు జరుగుతున్న జిల్లాలకు ప్రత్యేక ప్రాధాన్యత యివ్వబడింది. ఇరిగేషన్ ప్రాజెక్టుల కమాండ్ ఏరియా ప్రాంతాలకు, సహకార సంఘాలు ఎక్కువగావున్న ప్రాంతాలకు కూడా ప్రాధాన్యత యివ్వబడింది.

ఎంపిక చేసిన ఈ జిల్లాలలో 1975-76 సంవత్సరంలో వినియోగించిన ఎరువుల కన్నా కనీసం 50 శాతం అధికంగా శాస్త్రీయ పద్ధతులలో ఎరువులను ఉపయోగించడానికి చర్యలు తీసుకోబడతాయి.

ముమ్మర ఎరువుల పథకం క్రింద ఉత్తర ప్రదేశ్‌లో గరిష్ఠ సంఖ్యలో జిల్లాలున్నాయి. అవి మీరట్, అలీగఢ్, గోరఖ్‌పూర్, గాజీపూర్, రాయబరేలీ, ఎటావా, అజాంగఢ్, మెయిన్‌పూర్, ఎటా, మథుర, ఆలీఘర్, బులంద్‌షహర్ జిల్లాలు.

పశ్చిమ బెంగాల్‌లో మూడు జిల్లాలు, బర్దాన్, బీరభూమ్, నాడియా జిల్లాలు ఎన్నుకోబడ్డాయి.

ఇటీవల ఎరువుల ధర తగ్గడం వలన చిన్న రైతులు తాత్కాలికంగా ఎరువులను ఉపయోగించుకో గలిగినప్పటికీ సంతృప్తి కరమైన పరిస్థితి నెలకొనలేదని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

ఎగ్జిక్యూటివు ఇంజనీర్‌వారి కార్యాలయము విజయవాడ. తేది : 10-9-76

చిట్ టెండరు నోటీసు నెం. 6/76-77

ఈ క్రింద వివరించిన పనులకు ఎల్. ఎస్. / కే. 2 పద్ధతి మీద ఎ. సి. యస్. ఆర్ టి సి. రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు/ ఏ. పి ఎస్. ఆర్. టి సి / విజయవాడ వారిచే సీలుచేసిన టెండర్లను తమ ఆఫీసునందు తేదీ 12.10.76 సాం 3 గంటల వరకు అందుకొనబడి అదే దినమున సా. 3.30 గంటలకు తెరవ బడును.

వరుస నెంబరు	పని పేరు	టెండరు స్వభావం	2½% వంతున ధరావత్తు	సదరు టెండరు షెడ్యూళ్ల కరీదు	కాంట్రాక్టు కాల పరిమితి
1	అరువూరు డిపో యార్డు వద్ద సి. సి పేవ్‌మెంటు యేర్పాటు చేయుట.	ఎల్.ఎస్.	రూ 1290	26	3 నెలలు
2.	గుంటూరు—I డిపో యందు ఏ. డి. సి. కి, వసతి కలిగించుట కొరకై అదనపు గదులను నిర్మించుట.	కే 2	700	26	3 నెలలు
3	గుంటూరునందు I & II డిపోవద్ద పేవడ్ గ్రౌండ్ సోరేజ్ ట్యాంకు ఏర్పాటు చేయుట.	కే. 2	1000	26	3 నెలలు
4	1976.77 సంవత్సరము నకుఏ.పి.ఎస్.ఆర్ టి సి, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్/విజయవాడలో మే ఒకప్రాంతమునుండియైన మరొక ప్రాంతమునకు ఏ సి. సీట్లు రవాణా చేయుట.	కే 2	1000	10 20	3 నెలలు
5.	విజయవాడ సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ యొక్క ఏ ప్రాంతము నందైనా గల ఏ పి.ఎస్ ఆర్.టి.సి. స్టేషన్ డిపోల్నుండి రైల్వే స్టేషన్ నుండి ఉక్కు రవాణా చేయుట.	కే. 2	1000	10 20	3 నెలలు
6.	విజయవాడ సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ యొక్క ఏ ప్రాంతము నందైనా గల ఏ పి. ఎస్. ఆర్.టి.సి. స్టేషన్ డిపోల్నుండి రైల్వే స్టేషన్‌నుండి ఏ.పి. సీట్లు రవాణా చేయుట	కే. 2	1000	10 20	3 నెలలు
7	ఆర్ రబ్బు.ఎస్. విజయవాడ నందుగల అడిషనల్ స్టోరుపేహెల్‌యార్డు 11 నందు కొన్ని అయిటముల యొక్క పనులు చేయుట.	ఎల్. ఎస్.	2400	26.00	2

ఆర్థిక స్వాతంత్ర్యం, స్వావలంబనసాధనకు 14 అంశాల కార్యక్రమం :

ఇండోర్ జాతీయ అభివృద్ధి మహాసభ ప్రతిపాదన

ఇండోర్, సెప్టెంబర్ 20 విజ్ఞప్తి చేసింది

స్వభారత నిర్మాణానికి మూలస్తంభాలు

పౌనీలానికి, ఆస్తీకరణకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలు ఏదోయొకవిధంగా ఒకదానికొకటి సంబంధం పోయాయని, మాతృదేశాన్ని పరిరక్షించి, స్వభారత నిర్మాణానికై జరిగే ఉద్యమానికి అవి మూలస్తంభాలని అతీర్మానం వివరించింది.

సాక్ హోం నూతన విజ్ఞప్తికి సంబంధించిన ఉద్యమాన్ని ముమ్మరం చేయడం పైనా, దక్షిణాఫ్రికాలో విముక్తి ఉద్యమాల పట్ల సంఘీభావం పైనా, లెబనాన్, పాలస్తీనా విముక్తి కలుగుతున్నలో దేశభక్తియుత శక్తులవల్ల సంఘీభావంపైనా, కొలంబో శిఖరాగ్ర సమావేశం ప్రకటనపైనా మహాసభ మరో 4 తీర్మానాలు ఆమోదించింది.

14 అంశాల కార్యక్రమం

14 అంశాల అభివృద్ధి కార్యక్రమం ఈ క్రింది విధంగా వుంది

సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, భారీ రంగంపై ప్రధాన్యతను కొనసాగించి ప్రభుత్వ పెట్టుబడులను మరింత అధిక తరం చేయడం, వ్యవసాయ, విదేశీ గుత్త పెట్టుబడి దారులను వ్యతిరేకించి అదుపు చేయడమే గాక ప్రభుత్వ రంగం క్రిందకు ప్రధాన వినిమయ వస్తువులను తేవడానికి జాతీయకరణ చేపట్టడం, ఆదాయ పరిశీలనను ప్రోత్సహించి, సహాయం చేయడం, బ్యాంకుల ప్రభుత్వ అధీన సంస్థల రుణాల పెట్టుబడులు పేదవారికి అందేలాను పునర్వ్యవస్థీకరించడం, పరిశ్రమలను విస్తరించడం, ఉత్పత్తియా జనాన్యంలో కార్మికుల ప్రాతినిధ్యం, ప్రభుత్వ నంపిణీ వ్యవస్థను పటిష్టం చేయడం, ప్రజాశిక్షణా క్రమం అమలులో ప్రజాప్రాతినిధ్య కల్పన, సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాలు, వర్తమాన దేశాలతో మరింత ఎక్కువగా ఆర్థిక సహకారం కొనసాగించి, వాణిజ్య కార్యక్రమాన్ని అమలు జరపడంవల్ల డబ్బును నిర్మూలించడం, పృష్ఠివరమైన శిక్షణను, మానవ శక్తి వనరులు వినియోగానికి సులువుకూడే విధంగా విద్యా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం తదితరాలు ఈ కార్యక్రమంలో వున్నాయి.

ఆర్థిక స్వాతంత్ర్యం, స్వావలంబనకై పటిష్టమైన పోరాటం

గత కొన్ని మాసాలలో దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన 20 అంశాల కార్యక్రమం, జాతీయ అభివృద్ధి మహాసభలు ఆర్థిక స్వాతంత్ర్యం, స్వావలంబనకై జరిగే పోరాటాలను పటిష్ఠవంతం చేశాయి

ఈ నెల 17 న యింక్కడి జరిగినఅఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ సమితి సమావేశంలో ఈ ఏడాది జనవరి నుండి సెప్టెంబరువరకు జరుగుతున్న కార్యక్రమాలపై నివేదికను సమర్పిస్తూ అది పై విషయం తెలిపింది.

ఈ మహాసభలు, దేశంలోని దేశభక్తి యుత శక్తులను మరింత సమీకరించడం చేయడానికి దోహదం చేశాయని ఆ నివేదిక స్పష్టం చేసింది.

అలాగే, సామాజిక ఆర్థిక పరివర్తన జరగాలన్నా, 20 అంశాల కార్యక్రమం సత్వర అమలు అవశ్యకతను స్పష్టం చేశాయని పేర్కొంది.

అరిగాక, తమ తమ ప్రాంతాలలో అభివృద్ధి సమస్యలను ప్రజలు గుర్తించడానికి, దోహదం చేయడమేగాక, ఒక వైపు వర్తమాన దేశాల మధ్య, మరో వైపు వర్తమాన దేశాలు, సోషలిస్టు దేశాల మధ్య సహకారం పెంపొందించాల్సిన అవశ్యకతపై ప్రజలను సమీకరించడంలో తోడ్పడాయని అది తెలిపింది

నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ సాధనకే కాకుండా, పారిశ్రామికాభివృద్ధి, బహుళజాతి కార్పొరేషన్ల, తదితర ఏజెన్సీలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల గురించి ప్రజలకు వివరించి, వారిని ఉద్యమాన్ని చేశాయని కూడా ఆ నివేదిక పేర్కొనింది.

రాష్ట్ర మహాసభలు ఎంజన్, హిమాచల ప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, పశ్చిమ బెంగాల్, అస్సాం, మణిపూర్, త్రిపుర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, గోవా, గుజరాత్, రాజస్థాన్ లకు సు జిల్లా, అంతకన్నా తక్కువ స్థాయి మహాసభలు పై అన్ని రాష్ట్రాలలోనూ కేరళ, ఒరిస్సాలలోనూ జరిగినట్లు ఆ నివేదిక తెలిపింది. మధ్యప్రదేశ్ లో పెద్దయెత్తున ప్రత్యేకించి ఇండోర్ మహాసభకు సన్నాహకంగా జిల్లా ప్రాంతీయ మహాసభలను జరిపింది.

దాదాపు అన్ని రాష్ట్రాలలోను రాజకీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. విద్యుత్తులు, ఆర్థికవేత్తలు, వందలాది పత్రికలు దూడా ఎట్లో పాల్గొన్నారని అది స్పష్టం చేసింది.

20 వేల మందితో పెద్ద బహిరంగ సభ

(విశాలాంధ్ర విలేకరి)

ఇండోర్, సెప్టెంబరు 20

అఖిల భారత అభివృద్ధి మహాసభ ముగింపు సందర్భంగా ఆదివారం ఇక్కడి జరిగిన బహిరంగసభకు 20 వేలమందికి పైగా హాజరయ్యారు.

ప్రధానంగా వగరంలోని సమకాలీన ఆర్థిక పరిస్థితి కార్మికులు, రాష్ట్రంలోని దూర ప్రాంతాల నుండి వచ్చిన గ్రామీణ శ్రామికులు, పధ్య తరగతి ప్రజలు, రైతులు, జీవిత బీమా, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, విద్యార్థి యువజనులు వచ్చారు.

వ్యవసాయ కార్మిక స్త్రీలనుండి అధునిక గృహిణుల వరకూ అనేక వర్గాల మహిళలు పెద్ద సంఖ్యలో కొట్టొచ్చినట్టు కనిపించారు.

సభ జరిగే విశాలమయిన మైదానం చుట్టూ శాంతి తోరణాలతో అలంకరించారు. ప్రవాహాల మాదిరి ప్రజా ప్రదర్శనలు వచ్చి చేరాయి.

ఐక్యతా చైతన్యం

అభివృద్ధి మహాసభలో వివిధ రాజకీయాలకు సాయాలు ఉన్న పలువురు తరగతుల మధ్య ఐక్యతా చైతన్యం స్పష్టంగా ధ్వనించడం మహాసభ ప్రారంభం నుండి ముగింపు వరకూ ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య చెప్పారు.

ఆర్థిక స్వాతంత్ర్యానికై దేశం సాగిస్తున్న పోరాటంలో ఈ మహాసభకో నూతన యుగారంభం జరిగిందన్నారు. (శ్రీ రాజేశ్వరరావు ప్రసంగ భాగాలను విస్తృత పత్రికలో కొన్ని ఇస్తాము - సం॥)

హ్యాయ్యాదులు, దేశంలో జారీచేసిన చట్టాల గురించి వివరించారు. అర్థికంగా స్వావలంబనకల బలీయమైన భారత్, ప్రగతిశీల దేశభక్తియుత శక్తుల సమైక్య కార్యాచరణ శక్తి వంతంగా ఉన్నచోట ఈ చట్టాలను ఓడించడం సాధ్యమవుతుందన్నారు. అప్పుడే ప్రకటిత లక్ష్యాలైన పోషణం, ప్రగతి, సుభిక్షతను చేరగలమని తెలిపారు.

మహాసభ నిర్ణయాల సాధనకు ఐక్యతను నిర్మించడంలో మహాసభ నిర్వాహకులకు కమ్యూనిస్టుపార్టీ తరపున పూర్తి తోడ్పాటు ఇస్తున్నామని ప్రకటించారు.

"ఆర్థిక కార్యక్రమం ప్రజల కార్యక్రమం. తమకు దాని అమలులో ప్రజలు పూర్తిగా పాల్గొన్న, దేశభక్తియుత శక్తు లన్ని ఐక్యమయినపుడే అమలుకార్యక్రమం విజయవంతగలదిగా సాగుతుంది. అని శ్రీరాజేశ్వరరావు అన్నారు.

శ్రీ గోవిందన్ నాయర్

ఈ మహాసభతో ద్వితీయ స్వాతంత్ర్య పోరాటం ప్రారంభమయిందని కేరళ విద్యుత్ శాఖమంత్రి శ్రీ యం యన్. గోవిందన్ నాయర్ అన్నారు. మహాసభ మూడు రోజుల తర్వాత సందర్భంగా మన అభివృద్ధి పథకాలలో లోటుపాట్లు పేర్కొని సామాన్య వాదుల గుప్పెటను సామాన్యుడు విముక్తి చేసే ప్రణాళికను రూపొందించారు.

ఆర్థిక కార్యక్రమం వల్ల దెబ్బతినే గ్రామీణ స్వార్థపర శక్తుల కుట్రలను తిప్పికొట్టే రీతిలో గ్రామీణ సామాజిక రాజకీయ వ్యవస్థ పునరూపాన్ని మార్చాలి.

దేశంలో పెద్దఎత్తున ప్రజా ఉద్యమం ప్రారంభం కాకపోతే ఈ సంస్కరణల అమలు విజయానికి సాధ్యం కాదన్నారు.

శ్రీ యాదవ్ ప్రసంగం

మహాసభ నిర్ణయాలు ప్రాముఖ్యతను కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ నందకిశోర్ యాదవ్ వివరిస్తూ భారత ఆర్థిక వ్యవస్థకుఇవి కొత్త బలపడిపెట్టాయన్నారు.

సామ్రాజ్యవాదం, సమాజ వెనకబాటుతనం గ్రామీణ స్వార్థపర శక్తులను సమీకరించే లక్ష్యంతో దేశభక్తియుత శక్తులన్ని సమైక్యంగా కృషి చేసే వేదికగా అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం పాత్రను ఆయన నొక్కి చెప్పారు.

ఇండోరి మహాసభలో పాదించిన ప్రగతిశీల శక్తుల బహుళ రానున్న లోజిల్లా మరింత పటిష్టం కాగలదని, స్వావలంబనగల భారత నిర్మాణానికి ప్రజా ఉద్యమం ప్రారంభం కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

శాంతి సంఘీభావ సంఘం కృషిని మధ్య ప్రదేశ్ న్యాయశాఖమంత్రి శ్రీకృష్ణలారీ ప్రశంసించారు

కాంగో నాయకులు కీలేకు పాట్రిస్ లుముంబా కుమారుడు లోడెంగా లుముంబా బహిరంగసభ వేదిక నలంకరించారు. ఆయనపై విక్రమ్ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ డాక్టర్ శివ మంగళ సుమన్ గేయం పాడి పాడినారు. కీయత్నాంపై గూడా గీతాలాపన చేశారు.

ప్రసంగ శాంతి రంగంలో భారత, సోవియట్ మైత్రి పాత్రను సోవియట్ ప్రతినిధి స్టార్కి పనెక్ వివరించారు. సామ్రాజ్యవాదం కుట్రలు భగ్నం చేయడానికి దాను న్న కాలంలో ఈ మైత్రి మరింత పటిష్టం కాగల దన్నారు

స్థానిక బెస్ట్ వైస్ మిల్లులోని కార్మిక చిత్రపటాలు శ్రీ శంకర్ లాల్ పాపూ, శ్రీ రమేష్ యాదవ్ దాస్ చిత్రించిన తైలవర్ణ, ఇండిరాగాంధీ చిత్రాలను సోవియట్ ప్రతినిధి బహూకరించారు.

లుముంబాతోసహా విదేశీ ప్రతినిధులందరినీ కమ్యూనిస్టు నాయకులు శ్రీ హోమీదాజీ ప్రజలకు పరిచయం చేశారు.

దక్షిణాఫ్రికా విముక్తి పోరాటం నిర్ణయాత్మక దశకు చేరిందని ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి ముల్లా చెప్పారు.

వియత్నామీ పార్టీకు మధ్యతరగతి వ్యతిరేకంగా పోరాటానికి భారత ప్రజానీకం తెలిపిన సంఘీభావానికి చిలి ప్రతినిధి కృతజ్ఞతలు తెలిపారు.

జాత్యహంకారంపై తుదివరకూపోరాటం

ఆగస్టు, సెప్టెంబరు 20

రంగు వివక్ష, జాత్యహంకారాలను అంతమొందించడానికి ఐక్యతలేని వేర్పాటు ప్రసంగాలకి మార్గం సుగమం చేయాలని అంబేద్కర్ వి భారత హైకమిషనర్ శ్రీ కె శ్రీనివాసన్ అన్నారు.

అంతర్జాతీయ శాంతి సదస్సు సహకార మార్గం ముగింపు సందర్భంగా ఇక్కడికి ఉత్తరాన 320 కిలో మీటర్ల దూరాన ఎండోలాలో శనివారం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

జాత్యహంకారాన్ని తుది ముట్టించేంత వరకు వేర్పాటువాదం పోరాటం సాగిస్తూ ఉన్నారు. నా విషయానికి వైరుధ్యం ఆఫ్రికా లోనే (రొడీషియా, దక్షిణాఫ్రికాలలో విముక్తి పోరాటాలకు శాంతియుత సాయాన్ని ఆయన హర్షించారు. దక్షిణాఫ్రికా స్వాతంత్ర్యత్మక పోరాట యోధులకు భారత్ పూర్తి సంఘీభావం ప్రకటించారు.

పనామా కాలువపై అదుపుకు పోరాటం

మెక్సికో, సెప్టెంబరు 20

పనామా కాలువపైన జాతీయ అదుపును నెలకొల్పడానికి పనామా ప్రభుత్వం చివర కంటా పోరాటం కొనసాగిస్తుందని అధ్యక్షులు ఒమార్ టొర్రిజాస్ తెలిపారు.

మెక్సికన్ పత్రిక యూనివర్సల్ కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపార్శ్వలోమాధికారాలకి భంగం కల్గించే విధానాల్ని వ్యతిరేకిస్తామన్నారు

ఈవిషయంపై పనామాకు అధిక తోడ్పాటు లభించలేదని ఆయన అన్నారు.

ప్రజాస్వామిక స్వేచ్ఛలో మార్పేమీ వుండబోదు

రాజ్యాంగ సవరణలపై న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే టెలివిజన్ ఇంటర్వ్యూ

న్యూయార్క్, సెప్టెంబర్ 20

ప్రస్తుతం పార్లమెంటు ముందున్న రాజ్యాంగ సవరణలు ప్రజాస్వామిక స్వేచ్ఛను యథాతథంగా వుండాయనీ, దానిని ఏమాత్రం తగ్గించలేదని న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు యిక్కడి టెలివిజన్ పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టపరిచారు. లండన్ మీదుగా భారత్ బయలుదేరే ముందు ఆయన ఈ ఇంటర్వ్యూ యిచ్చారు.

ఈ ఇంటర్వ్యూ "ఆసియా వీక్ పత్రిక" అనే కార్యక్రమం క్రింద ప్రసారం చేయబడింది.

రాజ్యాంగ సవరణలు ఎందుకు అవసరమయ్యాయి? ప్రశ్నించగా కొన్ని సవరణలు 1971 నుండి పరిశీలనలో వున్నాయన్నారు. సవరణలలో బాలవరకు గత ఎన్నికల్లో కాంగ్రెసుపార్టీ ఎన్నికల ముసాయిదాలో వనే. రాజ్యాంగ ఉద్దేశాలను అమలు పెట్టడంలో గత 25 లేదా 26 సంవత్సరాలనుండి ఎదురౌతున్న యిబ్బందులను తొలగించేందుకు ఈ సవరణలు ఉద్దేశించబడ్డాయన్నారు.

రాజ్యాంగ సవరణలు అమలులో ఏర్పడే యిబ్బందులను తొలగించేందుకు రాష్ట్రపతికి అధికారాలిచ్చే విధంగ సవరణ గురించి ప్రశ్నించగా దీని పై విలువడిన విమర్శలను అమెరికా, బ్రిటిష్ పత్రికలో చదివినవి శ్రీ గోఖలే అన్నారు.

భారత్‌లో ఎవరూ ఆశ్చర్యపడటం లేదు

"ఈ రకమైన ఆశ్చర్యాన్ని యిక్కడి వెలిబుచ్చుతున్నారు కాని, భారత్‌లో యిటువంటి పేమీ లేవు ఎందుచేతనగా "ఇబ్బందుల తొలగింపు" అనే క్లాజు బ్రిటిష్ చట్టాలతో సహా అన్ని చట్టాలలోనూ కనిపిస్తుంది. దీని అర్థం రాజ్యాంగంలో ఏ యిష్టమొచ్చిన మార్పు చేయవచ్చునని కాదు. రాజ్యాంగంలో లేని దానికి రాష్ట్రపతి అనుకూలం కల్పించలేరు. రాజ్యాంగ నిబంధనల అమలులో ఎదురయ్యే యిబ్బందులు లేదా లోనుగులు వుంటేనే అవి తొలగింప బడతాయి" అని శ్రీ గోఖలే వివరించారు.

"ఇబ్బందుల తొలగింపు" నిబంధనల క్రింద జరిగే మార్పులు న్యాయానికిబద్ధమై వుంటాయి. మరో మాటలో చెప్పాలంటే రాష్ట్రపతి నిర్ణయమే చివరిది కాదు. రాష్ట్రపతి తొలగించాల్సిన "ఇబ్బంది" ఏమీలేదని ఎవరైనా కోర్టుకు నిరూపించవచ్చు అని మంత్రి అన్నారు.

రాష్ట్రపతి దానిని రెండు సంవత్సరాల కాల వ్యవధిలోనే మార్పుచేసే అధికారం కల్గివుంటారనే మరో రక్షణ కూడా వుంది. రెండు సంవత్సరాల తరువాత మార్పు చేసే అధికారం వుండదు. రాష్ట్రపతి చేసే మార్పులు పార్లమెంట్ ఆమోదానికి రావలసిందేనని శ్రీ గోఖలే వివరించారు.

రాజ్యాంగాన్ని సవరించే తరుగులేని అధికారం రాష్ట్రపతికి జరగకపడిందని విలువడిన విమర్శలను శ్రీగోఖలే త్రిస్కరించారు. బ్రిటిష్ పట్టాలకుగల స్వాతంత్ర్యాన్ని నిబంధనకు ఉంది. ఈ నిబంధనపై బ్రిటిష్ పత్రికల విమర్శ ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నదని మంత్రి అన్నారు.

ప్రాథమిక హక్కుల సమస్య

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను మార్చారా? అని ప్రశ్నించగా నూతన సవరణలను పార్లమెంటు ఆమోదించినప్పటికీ అవి రాజ్యాంగంలో వుంటాయని సమాధానమిచ్చారు.

కొన్ని విషయాలో మాత్రం ప్రాథమిక హక్కులన్నా ఆదేశిక సూత్రాలను ప్రాధాన్యత యివ్వబడిందని అది ఆస్తిస్వాధీనానికి సంబంధించిందని ఆయన అన్నారు.

అయినప్పటికీ దానిని కలిగివుండమనేది వుండదు. సహేతుకమయిన నష్టపరిహారం ముట్టజెబుతాం, కాని మార్కెట్ విలువ మాత్రం యివ్వబడదు అని అన్నారు.

రాజ్యాంగ సవరణబిల్లు అక్టోబరు 25 నుండి జరిగే పార్లమెంటు రెండు జాతుల ప్రత్యేకసమావేశం చర్చిస్తుందని ఆయన అన్నారు.

అక్టోబర్ 12 న స్వరణ్‌సింగ్ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

రాజ్యాంగ సవరణలపై చేసిన స్వరణ్ సింగ్ కమిటీ అక్టోబరు 12 వ తేదీన సమావేశమవుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. అంతూలే నేడిక్కడ తెలిపారు.

పాఠశాలపుస్తకాల పంపిణీ

కాకినాడ, సెప్టెంబరు 20

పట్టుగ్రామ పథకం కింద చిత్తూరుజిల్లా పెద్దపల్లి అధికారి శ్రీ రామచంద్రమూర్తి బంగారుపాళెం లాలూ కాత్యనంపల్లె, ఎగువకుర్రేడు, టి పుత్తూరు, తదితర గ్రామాలకు చెందిన పన్నకాడు రైతులకు, జెర్సీ ఆవులను పంచిపెట్టారు. ఈ సందర్భంగా బంగారుపాళెం సమితి బి. డి. ఓ. శ్రీ ఎం. శేషాద్రి మాట్లాడుతూ అక్కొక్కటి ఆవు ఖరీదు రు. 2 వేలు అవుతుందని చెప్పారు.

ఈ మొత్తంలో రు. 500 లను సబ్సిడీ క్రింద వెనక్కిచేరాలా యిస్తున్నదనీ, వెయి రూపాయలు యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు మంగళ మొత్తాన్ని అవుపు పొందేవారు భరిస్తున్నారని చెప్పారు. బ్యాంకు అందజేసిన రుణాన్ని 10 నెలసరిజాయిదాలలో తిరిగి చెల్లించవలసి వుంటుంది.

బంగారుపాళెం టి ఏ. ఆర్. ఓ. శ్రీ టి. ఎన్. జయరామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

పోస్టు డిప్లమో కోర్సు ప్రారంభం

ప్రొడక్షన్ విటి కౌన్సిల్ ఆధ్వర్యాన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 20

యాజమాన్యంలోని అన్ని స్థాయిలలో కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటి కౌన్సిల్ గౌరవ కార్యదర్శి శ్రీ మాచెర్ల రామారావు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

విజయవాడ ప్రొడక్టివిటి కౌన్సిల్ "పర్సనల్ మానేజ్‌మెంట్, యాజమాన్య సంబంధాలు, కార్మిక సంక్షేమం" పై పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమో కోర్సును నిర్వహిస్తుంది. శ్రీ రామారావు ఆ కోర్సును నేడు ప్రారంభించారు. యాజమాన్యంలో కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించడం వలన ఉత్పాదన పెరుగుతుందన్నారు.

సమావేశానికి విజయవాడ ప్రొడక్టివిటీ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ పాన్‌బాగ్ అధ్యక్షత వహించారు. శ్రీ షెనాయ్ కోర్సు వివరాలను తెలిపారు.

వచ్చిన ప్రొడక్టివిటీ కౌన్సిల్ యీ విధమైన కోర్సును నిర్వహించడం యిదే ప్రథమం. కోర్సులో 59 మంది విద్యార్థులు చేరారు. శ్రీ ఈడ్పుగంటి బాలసీతారామయ్య స్వాగతం చెప్పారు. గౌరవ కార్యదర్శి శ్రీ వి. డి. యన్. ప్రసంగాలను సమర్పణ చేశారు. రాష్ట్రకార్మికశాఖ మంత్రి శ్రీ టి అంజయ్య అభినందన సందేశం పంపారు.

పొదిలి తాలూకాలో 116 బంజరు పట్టాల పంపిణీ

పొదిలి, సెప్టెంబరు 20

పొదిలి తాలూకాలోని కాగ్రగుంట పొదిలి అటవీ ప్రదేశాల్లో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. శంకరన్ వ్యక్తిగత సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కాగ్రగుంట, గొట్లగట్టు, చింతగుంట పొదిలి గ్రామాల్లో 444.34 ఎకరాల బంజరుకు 279 పట్టాలను తహసీల్దారు శ్రీ టి. మూర్తి తయారు చేశారు. ఇందులో 116 పట్టాలను శ్రీ ఎస్. ఆర్. శంకరన్ పంపిణీ చేశారు. వ్యవసాయం పనులకు, బావుల త్రవ్వకానికి రు 8% వేలు, గొర్రెలు మేకలకు రు. 2 770 లను మంజూరు చేసిన పట్టాలను కూడా పంపిణీ చేశారు.

ప్రకాశంజిల్లా కలెక్టర్ శ్రీ కె. స్వామినాథన్ సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రీ మాధవరావు, కందుకూరు ఆర్. డి. ఓ. శ్రీ పి సుబ్బారెడ్డి ప్రొబేషన్ ఆఫీసర్ శ్రీ పి. సీతారామ మూర్తి కార్యక్రమానికి హాజరయ్యారు.

పొదిలి బి. డి. ఓ. శ్రీ ఎం. శ్రీ నివాసరావు, తహసీల్దారు శ్రీ టి. మూర్తి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

తిమ్మాపురం ఫిర్కా యథాయథిగా కాకినాడ తాలూకాలోనే వుండాలి

ఫిర్కాలోని ప్రజాసంఘాల విజ్ఞాపన

తిమ్మాపురం, సెప్టెంబరు 21

కాకినాడ తాలూకా తిమ్మాపురం ఫిర్కా రైతుసంఘం ఆధ్వర్యాన ఫిర్కా గ్రామాలలోని 25 ప్రజా సంఘాలు, సంస్థల అధ్యక్ష, కార్యదర్శులు ఈ నెల 10 న సమావేశమై తిమ్మాపురం ఫిర్కాను యథా విధిగా కాకినాడ తాలూకాలోనే వుండాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సమావేశానికి రైతుసంఘం అధ్యక్షులు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు అధ్యక్షత వహించారు.

తిమ్మాపురం ఫిర్కాను కాకినాడతాలూకా నుండి వేరుచేసి, పిఠాపురం రెవిన్యూశాఖలో చేర్చాలని తూర్పు గోదావరిజిల్లా రెవిన్యూడిపార్టుమెంటుద్వారా చేయదలిచినట్లు వెస్తులుతున్న ప్రతిపాదనను యీ సమావేశం వ్యతిరేకించింది.

ఈ గ్రామాలలోని కార్మికులు, సన్నకారు రైతులు, చేతివృత్తుల వారికి తమ రోజువారీ జీవిత వ్యవహారాలకు కాకినాడ జగ్గరగాను, అనుకూలంగాను వున్నదని ఆ తీర్మానంలో కోరారు.

యీ విషయంపై శ్రీయతులు ముమ్మిడి దర్శరాజు (గూంపేల), కర్రి సత్యనారాయణ (వెంకటాపురం), యూదుగుల రామస్వామి (తిమ్మాపురం), ఆకో ప్రతుత్వంవద్దకు తీర్మానం పంపాలని యీ సమావేశం నిర్ణయించింది.

జూనియర్ కాలేజి ప్రారంభం

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో

శ్రీశైలం, సెప్టెంబరు 20

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల యిటీవ (ప్రాజెక్టు సివిల్ స్కూల్ మైదానంలో) ఇంజనీరు శ్రీ రావన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో మెకానికల్ స్కూల్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ సోమశంకరరావు, సర్వంట్స్ అసోసియేషన్ తరపున శ్రీ దాట్ల వేంకటరాజు ప్రసంగించారు. ప్రాజెక్టు హైస్కూల్ హెడ్మాస్టరు వందనసమర్పణ చేశారు.

ఉపాధ్యాయుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు

కడప జిల్లా విద్యాధికారి ప్రకటన

కడప, సెప్టెంబరు 21

ఉపాధ్యాయుల పిల్లల స్కాలర్ షిప్పు లకై దరఖాస్తులు యీ నెల 25 వ తేదీలోగా హైదరాబాద్‌లోని ఉన్నత విద్యాధికారి కార్యాలయానికి పంపాలని కడప జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

స్కాలర్ షిప్పుల వివరాలు, దరఖాస్తు ఫారాలు కళాశాలలో ప్రిన్సిపాల్‌నుండి, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంనుండి లభిస్తాయని, రాష్ట్ర మొత్తంగా 47 స్కాలర్ షిప్పులు కేటాయించబడ్డాయని ఆయన తెలిపారు.

1976-77 లో ఎస్ ఎస్ సి గాని, దానికి సమానమైన పరీక్షగాని, రెండవ సంవత్సరం ఇంటర్‌గాని, 7 వ డిసెంబరులో జరిగిన ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ పరీక్షలో గాని 60 శాతం కంటే తక్కువకాకుండా మార్కులున్నవారికి, నెలకు 600 లు (బేసిక్ పే) ఆపైన ఆదాయం కలిగినకొరకు మించని ఆదాయంలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న వారి పిల్లలకై ప్రభుత్వం యీ స్కాలర్ షిప్‌లు కేటాయించిందని ఆయన పేర్కొన్నారు.

వివిధ ప్రాంతాలలో ఆర్థిక కార్యక్రమం సమీక్షా సమావేశాలు

ఎక్సయిజ్ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తమ రెడ్డి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 20

20 అంశాల ఆర్థిక కార్యక్రమం సమీక్ష సంబంధ సమావేశాలను కృష్ణాజిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరపనున్నట్లు రాష్ట్ర ఎక్సయిజ్ శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి నేడు ప్రకటించారు.

మైలవరం సమీపాన జరిగిన బహిరంగ సభలో శ్రీ పురుషోత్తమరెడ్డి యీ విషయాన్ని ప్రకటించారు. కృష్ణా జిల్లాలో 20 అంశాల కార్యక్రమ అమలు బాధ్యతగల శ్రీ పురుషోత్తమరెడ్డి ప్రసంగిస్తూ ఆర్థిక కార్యక్రమం సమీక్ష సమావేశాన్ని ఒకే కేంద్రంలో జరపటం కన్నా వివిధ ప్రాంతాలలో జరపటం ప్రయోజనకరమన్నారు. సాగర్ ఆయకట్టు అభివృద్ధి సమావేశాలనుకూడ అభివృద్ధి జరగవలసిన ప్రాంతాలలో జరపనున్నట్లు తెలిపారు.

శ్రీ పురుషోత్తమరెడ్డి మైలవరం ఉన్నత పాఠశాలలో రు. 60 వేలతో నిర్మించనున్న దాతకు శంకుస్థాపన చేశారు. మైలవరంలో గెస్టుహౌసుకు మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు శంకుస్థాపన చేశారు రాష్ట్రాంధ్రాణా శాఖామంత్రి శ్రీ చేబోలు హనుమయ్య రు. 930 వేలతో నిర్మించిన వంతెనకు ప్రారంభోత్సవం చేశారు మైలవరం-నూజివీడు మార్గంలో ఈ వంతెన నిర్మించబడింది.

శ్రీ హనుమయ్య ప్రసంగిస్తూ రహదారి సౌకర్యం వున్న ప్రతిగ్రామానికి ఆర్.టి.సి. బస్సులను నడపటానికి కృషి చేయవలసిన్నదని ప్రకటించారు. దళారీవారు సమస్య ఏర్పడిందని అయన ప్రకటించారు.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ పేద ప్రజల పక్షం అభివృద్ధికి కాంగ్రెసు కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత నాయకత్వం కొనసాగాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ కె యస్ రావు కోరారు.

రోడ్లు, భవనాలశాఖ మంత్రి శ్రీ జలగం మోహన వెంకట్రావు సభకు అధ్యక్షత వహించారు. ఖమ్మం జిల్లాపరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ జంగం కొండిలరావు ప్రసంగిస్తూ ఆంధ్ర, తెలంగాణా ప్రజల మధ్య ఎలాంటి బేధాభిప్రాయాలులేవని, రెండుప్రాంతాల అభివృద్ధి కాలాలని ఇరు ప్రాంతాల వారు ఆకాంక్షిస్తున్నారన్నారు. సభలో శ్రీనివాస్ నేని కొట్టెశ్వరరావు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లి పాపన వీరరాఘవరావు, శ్రీ రేదాం బల్లి రామ శేషయ్య లెప్టి శ్రీ ఎన్ వి. ఆర్. జి. నరసింహారావు, ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ కె. వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

రాయలసీమ జిల్లాల్లో హత్యల తగ్గుదల

డి. ఐ. జి. శ్రీ టి. ఎస్. రావు వెల్లడి

అనంతపురం, సెప్టెంబరు 21

రాయలసీమ జిల్లాలలో గత సంవత్సరంతో పోల్చినట్లయితే హత్యల సంఖ్య తగ్గిపోయిందని డిప్యూటీ పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ టి. యస్. రావు తెలియజేశారు.

గత శనివారంనాడు ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజలు పోలీసులతో సహకరించినట్లయితే చిన్న చిన్న నేరాలను అరికట్ట వచ్చునని తెలిపారు.

ప్రజలవల్ల పోలీసుల దృక్పథంలో తీవ్రమైన మార్పులు వచ్చాయని, ప్రజల విద్యార్థులను ప్రస్తుతం పోలీసులు సక్రమంగా పరిశీలిస్తున్నారని అన్నారు.

అనేక కుటుంబాల సర్వనాశనానికి కారణమైన ముఠాతగాదాలను నివారించే నిమిత్తం గ్రామీణ ప్రజలను విద్యావంతులను చేయడం అవసరమని ఆయన అన్నారు. ప్రజలతో మంచి సంబంధాలను ఏర్పాటు చేసుకోవడంద్వారా కట్టుబాటులను విధింపజేయడం ద్వారా 20-అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు కృషి చేయవలసిందిగా పోలీసు అధికారులను ఆయన కోరారు.

అనంతపురం జిల్లాలో పోలీసు శాఖ విస్తరణను గురించి ప్రస్తావిస్తూ త్వరలో కొండ ప్రధాన కార్యాలయంగా నూతన పోలీసు సర్కిళ్లను ఏర్పాటు చేస్తామని అన్నారు.

పాల్వాయ్ పుష్పవర్తిలో నూతనంగా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయబడ్డాయని అన్నారు.

అనంతపురంలో ట్రావెల్ కంట్రోలుకు ప్రత్యేకంగా పోలీసు విభాగాన్ని ఏర్పాటు చేయవలసివుందని, అయితే విధుల కొరత సమస్యగా వుందని అన్నారు.

బెంగాల్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల మధ్య ఐక్యత

పార్టీ నాయకుల విజ్ఞప్తి

కలకత్తా, సెప్టెంబర్ 21

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వం మధ్య మరింత ఐక్యత, సహకారం వుండాలని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

విన్న యిక్కడి ప్రారంభమైన రెండు రోజుల కలకత్తా కాంగ్రెస్ కార్యకర్తల మహాసభలో ప్రసంగిస్తూ వక్తలు పై విధంగా విజ్ఞప్తి చేశారు. మహాసభలో ప్రసంగించిన వారిలో ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎస్. రే, కేంద్రమంత్రులు శ్రీ డి. పి. ఛటోపాధ్యాయ, ప్రణబ్ కుమార్ ముఖర్జీ పి.సి.సి. అధ్యక్షులు శ్రీ అతుల్ యోయ్ఘోష్ రాష్ట్ర మంత్రులు శ్రీ అతుల్ కాంతిఘోష్, డాక్టర్ జైనల్ అబెదిన్ ప్రభృతులు వున్నారు.

మహాసభకు ప్రధాని శ్రీమతి గాంధి ఒక సందేశం పంపుతూ ఐక్యత, సేవాభావాల దిశగా ఈ మహాసభ విజయవంతం కావుకుండన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మహాసభకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి కె బరువా కూడ సందేశం పంపారు.

భారత్‌లో మార్గరెట్ థాచర్ పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21

బ్రిటన్ కన్సర్వేటివ్ పార్టీ నాయకురాలు మార్గరెట్ థాచర్ భారత్‌లో నాలుగు రోజులపాటు అధికార పర్యటన జరిపేందుకు సెప్టెంబర్ 22 న యిక్కడకు వస్తున్నారు. ఆమెతోపాటు ఆమె భర్త డెన్నిస్ థాచర్ కూడా వస్తున్నారు.

మార్గరెట్ థాచర్ యిక్కడ వున్నప్పుడు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుంటారు.

విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్, రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్, విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎన్. హక్సర్‌లతో మార్గరెట్ చర్చలు జరుపుతారు.

శాలియట్-4 చే 10 వేల బూ ప్రదక్షిణలు

మాస్కో, సెప్టెంబరు 21

సోవియట్ అంతరిక్ష నౌక శాల్యూట్-4 రెండు సంవత్సరాలుగా భూమి చుట్టూ తిరుగుతూ గొప్ప విజయాలను సాధించింది. ఇంతకాలంపాటు శాల్యూట్-4 లోని యంత్రం పరిశోధనాలన్నీ సక్రమంగా పని చేస్తూ వస్తున్నాయి.

శాల్యూట్-4 ఇప్పటి వరకు 10 వేల భూ ప్రదక్షిణలను పూర్తి చేసింది.

అటు తరువాత సోవియట్ యూనియన్ ప్రయోగించిన రెండు అంతరిక్ష నౌకల వ్యోమగాములు నలుగురు శాల్యూట్-4 లో ప్రవేశించి ప్రయోగాలు జరిపారు. వారు అనేకరకాలపాటు శాల్యూట్-4 లో వున్నారు. వారు అనేక ప్రయోగాలు జరిపారు.

ఇది ఇలా వుండగా ప్రస్తుతం అంతరిక్షంలో పరిభ్రమిస్తున్న సోవియట్ వ్యోమ నౌక సోయుజ్-22 యాత్రికులు అనేక పాలోలను పంపారు.

క్లోరల్ హైడ్రేట్ ఉత్పత్తి సంస్థల సమాసివేత

అబ్కారీ మంత్రి పురుషోత్తమరెడ్డి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, సెప్టెంబరు 21

కలలో కలిపే మత్తు పదార్థం క్లోరల్ హైడ్రేట్ తయారుచేసే లైసెన్సులు గల మొత్తం 6 సంస్థలను ప్రభుత్వం మూసివేయటానికి నిర్ణయించింది అబ్కారీ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి నేడిక్కడ సచివాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా గోష్ఠిలో తెలియ చేశారు.

కరీంనగ్, మెదక్ జిల్లాలో కలిపి ఇంకా ఈ మత్తు పదార్థాన్ని కల్లులో కలపకుండా ఈ సంవత్సరం నుండి కట్టుదిట్టమయిన చర్యలు చేపట్టాలని నిర్ణయించినట్లు అందులో భాగంగా మత్తు పదార్థము ఉత్పత్తి చేసే సంస్థలను మూసివేయ తలపెట్టినట్లు ఆయన తెలియ చేశారు.

మందులు, విద మిశ్రమ తయారుచేయటానికై లైసెన్సులు పొందిన ఆల్కహాలును వినియోగించే 128 సంస్థలపై కూడా ఆల్కహాలు పర్మిట్లు దుర్వినియోగం కాకుండా, మద్యంలో పునర్వినియోగించే మత్తు పదార్థాలను తయారు చేయకుండా చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు.

ఇల్లాంటి సంస్థల్లో కొన్ని పర్మిట్లు దుర్వినియోగమవుతున్న సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చినకారణంగా వీటిపై అప్పీలు చివరనాటికి తుది చేపట్టదలచినట్లు శ్రీ పురుషోత్తమరెడ్డి వెల్లడించారు.

హెచ్చరికవల్ల అల్లాంటి సంస్థలుకొన్ని ఇప్పటికే మూసివేస్తున్నట్లు ప్రభుత్వానికి తెలియ చేసినట్లు, మరికొన్నింటిని ప్రభుత్వం సస్పెండ్ చేసినట్లు తెలియ చేశారు.

నిరుటికన్నా రు 9.17 కోట్లు అధికాదాయం

ఈ సంవత్సరం అబ్కారీ రెవిన్యూ గత సంవత్సరంకన్నా ఇప్పటికే కాలాడి రు 9.17 కోట్లు వచ్చిందని మంత్రి వెల్లడించారు.

ఇంకా అబ్కారీ వేలం పాటలు కొనసాగుతూనే వున్నాయి సెప్టెంబర్ 30 లోపే వరకు సాగుతాయి.

గత సంవత్సరం రెవిన్యూ రు 87 కోట్లు ఇందులో కల్లుమీద రు 17 కోట్లు ఆదాయం వుందని ఆయన తెలిపారు.

పెట్రోఫిల్స్ ఛైర్మన్‌గా శ్రీ వరదరాజన్ కొనసాగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21

ఇండియన్ పెట్రోకెమికల్స్ లిమిటెడ్ బరోడా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. వరదరాజన్‌కు బరోడాలోని పెట్రోఫిల్స్ కో-ఆపరేటివ్ లిమిటెడ్ ఛైర్మన్‌గా సెప్టెంబర్ 5 నుండి మరో రెండు సంవత్సరాలపాటు కొనసాగుతారు.

ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు.

దేశంలో ప్రధాన ఇంజనీరింగ్ సహకార సంస్థ అయిన ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్‌కు కూడా డాక్టర్ వరదరాజన్ ఛైర్మన్‌గా వున్నారు.

నెల్లూరు రీజినల్ విద్యుత్ ఉద్యోగుల యూనియన్ జనరల్ బాడి

ఒంగోలు, సెప్టెంబరు 21

ఆంధ్ర ప్రొవిన్షియల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నెల్లూరు రీజినల్ జనరల్ బాడీ సమావేశం యీ నెల 12 న ఒంగోలులోని శ్రీ దేవు వెంకటసుబ్బయ్య కళ్యాణమంటపంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సయ్యద్ హబీబుల్లా అధ్యక్షతన జరిగింది.

కోగదికారి పదవీచ్యుతిని జ్ఞాపకాలను ఆమోదిస్తూ, పెరిగిన యూనియన్ నిర్వహణ ఖర్చులను అందుకొనేందుకు అన్ని రకాల కృషి చేసిన ఆఫీస్ బేరర్లను అభినందిస్తూ యూనియన్ తుందాన ప్రతినిత్యుడు సక్రమంగా వెళ్లిందాలని కోరుతూ తీర్మానించారు.

విభిన్న స్థాయిలలో అమలులోవున్న ఆమోదింపబడిన ఒప్పందాలను గురించివివరించి, ఒప్పందాలను గౌరవించి అమలు జరపాల్సిందిగా అధికారులను కోరుతూ మరో తీర్మానం చేశారు.

ఈ రీజినల్ అధ్యక్షులుగా శ్రీ వి. ముని స్వామినాయుడు (కోవూరు), ఉపాధ్యక్షులుగా శ్రీ వి. రత్నం, (ముస్సవరం), కార్యదర్శిగా శ్రీ కె. జనార్దనరావు (చీరాల), అరనైజింగ్ కార్యదర్శిగా శ్రీ పి. హెచ్. రామయ్య (కోవూరు), పరిషత్ కార్యదర్శులుగా శ్రీ కె జేమ్స్ (గూడూరు), శ్రీ వి. ఎస్. సుదేవసింగ్ (ఉప్పుగుండూరు), కోగదికారిగా శ్రీ షేక్ మస్తాన్ (ఒంగోలు), మరో 12 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడ్డారు.



విజయవాడలో ఈనెల 19 న జరిగిన శరత్ శత జయంత్యుత్సవ సభలో అధ్యక్షోపన్యాసం యిస్తున్న సాహిత్య అకాడమీ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి. ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ ఎలిశెట్ల వెంకటేశ్వరరావు (ఎడమ) సన్మానితులు శ్రీ పురిపండా అప్పలస్వామి (కుడి)

ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు హాస్టల్ వసతి

నందిగామ, సెప్టెంబర్ 18

ఆర్థికంగా వెనుకబడిన తరగతుల తెగలకు హాస్టలు వసతి కల్పించాలని కోరుతూ నందిగామ తాలూకా విద్యార్థి ఫెడరేషన్ మహాసభ తీర్మానించింది.

నందిగామలో జరిగిన ఈ మహాసభకు శ్రీయుతులు మోతాలి, పర్వత ప్రభావతిశర్మ, రమునాథ్, వందనం అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.

శ్రీయుతులు కె వెంకటేశ్వరరావు అంగడాల వెంకటేశ్వరావు, సుబ్బారావు, ఎస్, ఆంధ్రవాణి, పర్వ సారథ్యం సంఘంగా వ్యవహరించారు.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ సరవింహారావు మహాసభ ప్రారంభిస్తూ ప్రస్తుత విద్యా విధానంలోని అవకతవకలను, పుస్తకాల కొరత, పాఠ్యగ్రంథాలలో ప్రజాస్వామ్య రహిత భావాలను వివరిస్తూ శాస్త్రీయ విద్యా విధానంకోసం, మతవాద సంస్థల కుటిల యత్నాలను ఎదుర్కొనటంకోసం, విద్యార్థులంతా సమైక్యంగా కృషి చేయాలని అన్నారు.

జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి కుమారి వనజ మాట్లాడారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి మహాసభ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు పెట్టుబడిదారి సమాజంలో సాధారణ ప్రజలకెలా దోపిడీ గురయ్యేదీ వివరిస్తూ, దాని ప్రభావం విద్యారంగంమీద కూడా ఎలా పడుతుందో వివరిస్తూ జాతీయ అంతర్జాతీయ, రాజకీయ ఆర్థిక, పరిస్థితులను మితవాద, మతవాద అభివృద్ధి విరోధశక్తులకు, ప్రగతిశీల శక్తులకుమధ్య జరుగుతున్న పోరాటాన్ని స్పష్టం చేశారు.

జాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస. నాగేశ్వరరావు సందేశం యిచ్చారు

స్వాతంత్ర్యయోధులందరు రాజకీయబాధితులే

ప్రభుత్వ ఉత్తర్వులు

విజయవాడ, సెప్టెంబర్ 18

కృష్ణాజిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం (రిజిస్టర్డ్) యిచ్చిన మెమొరాండంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ పొందే స్వాతంత్ర్య సమరయోధులందరూ రాజకీయ బాధితులుగా పరిగణింపబడుతారని ఆర్డర్లు జారీ చేసింది. జి.ఓ. నెం 958 తి. 23-8-76 న జిల్లా కలెక్టర్లందరికీ జారీ చేయబడిందని జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ తోళ్యాల్ల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

జపాన్-అంగోలాల మధ్య దౌత్యసంబంధాలు

టోక్యో, సెప్టెంబరు 20

జపాన్-అంగోలా దేశాల మధ్య దౌత్య సంబంధాలనెలకొన్నట్లు విదేశాంగమంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది.

ఆర్థిక కార్యక్రమం అమల్లో రోడ్డు రవాణా సంస్థ

హైదరాబాద్, సెప్టెంబరు 20

ప్రధాని శ్రీమతి గాంధీ ప్రవేశపెట్టిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పరచడంలోను, ఆర్థికాభివృద్ధి కాలంలో ప్రజలకు సౌకర్యప్రయోజనం కల్గించడంలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఏమాత్రం వెనుక బడలేదు. ప్రజలకు సుఖంగా ఈ కార్యక్రమం తెలిపేందుకు అన్ని జిల్లాలపైన వివిధ భాషల్లో వినాదాల ప్రకాశం

నెల్లూరుజిల్లా ప్రజా నాట్యమండలి శిక్షణా శిబిరం

ఆరోబరు 2వ వారంలో

నెల్లూరు, సెప్టెంబరు 18

అక్టోబరు రెండవ వారంలో పొట్టిపాడు లో నెల్లూరుజిల్లా ప్రజానాట్య మండలి శిక్షణా శిబిరం నిర్వహించాలని కార్యవర్గం నిర్ణయించింది.

అందుకై శ్రీయుతులు చంద్రమోహన్, రూపకల్పి కుమారి అధ్యక్షతన నెం 12 న జరిగిన కార్యవర్గ సమావేశంలో శ్రీ చంద్రమోహన్ జిల్లాలో కార్యక్రమాల గురించి వివరించారు.

శ్రీనివాస చక్రవర్తి, కుమారి, ముదే జిల్లా కార్యదర్శి విజ్ఞప్తి చేస్తున్నారు. ఏర్పాట్లకి సంబంధించి ప్రకటించారు.

బలహీనవర్గాల సంక్షేమ పథకాలు అమలుజరిగేలా చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

వెనుకబడిన కులాలు తరగతుల సంక్షేమ కార్యక్రమాలవల్ల లాభపడేవారిని గురించి నిర్దిష్టంగా తెలియలేదన్న కారణంతో ఆ కార్యక్రమాలు అమలు చెయ్యకుండా దర్యాప్తులకోసం విస్తారాలకు కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రానిన లేఖలో కేంద్ర హోం శాఖామంత్రి శ్రీ ఓంమెహతా నూచించారు.

వ్యక్తులు లాభంపొందే పథకాలకు సంబంధించి ముఖ్యంగా ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొనవచ్చని ఆయన అన్నారు.

సంక్షేమ పథకాలనుండి లాభంపొందే వారిని గుర్తించడం ఆ యా శాఖల బాధ్యత అని ఆయన అన్నారు. ముఖ్యంగా ఒకే కులానికి సంబంధించిన పథకాల విషయంలో ఇలాంటి చిక్కులు ఎదుర్కొనవచ్చునని ఆయన అన్నారు. ఇటువంటి పథకాల విషయంలో కూడా రాష్ట్రాలు జాగ్రత్త తీసుకొని, ఆయా కాలాలకే గ్రామానికి లేదా చిన్న చిన్న ప్రాంతాలకు వర్తించేలాచేసి వాటి నుండి బలహీనవర్గాలు లాభం పొందేటట్లు చూడాలని అన్నారు.

సాధారణ రంగాలకే సంబంధించిన పథకాలు కూడా బలహీనవర్గాల వారికి లాభం చేకూరే విధంగా నడపబడాలని, ఆంధ్రప్రదేశ్ వంటి వర్గ ప్రణాళికలో పొందుపరచబడిన నూతన విధానాన్ని అమలుచేయాలని కోరారు.

సాధారణ రంగ కార్యక్రమాల నుండి వెనుకబడిన తరగతులకు ఉపయోగపడేకార్యక్రమాలను ప్రతి శాఖ గుర్తించాలని ప్రధాని శాఖాపరంగా నిర్ణయించినవి తెలియజేశారు.

ఒంగోలులో ఉపాధ్యాయులకు ఇళ్ళస్థలాల పట్టాల పంపిణీ

ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కృషి ఫలితం

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 21

ఒంగోలు పట్టణంలోని హైస్కూలు ఎలిమెంటరీ స్కూళ్ళ ఉపాధ్యాయులు 226 మందికి యీనెల 16 వ తేదీన తాలూకా ఆఫీసు ఆవరణలో, తహశీల్దారు శ్రీ ఎస్. కాశీదాసు, డిప్యూటీ తహశీల్దారు శ్రీ కె వి. రంగారావు ఇళ్ళ స్థలాల పట్టాలు అందజేశారు.

దీనికై ఒంగోలు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గంగిశెట్టి కోటయ్య సహకారంతో పట్టణ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కృషి చేసింది.

ఈపట్టాలప్రదానం సందర్భంగా జరిగిన సభలో జిల్లా ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కామ్యూర్ సబ్‌కలెక్టర్, తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారు, సర్వేయర్లకు, శ్రీ గంగిశెట్టి కోటయ్య పట్టణ ఉపాధ్యాయ ఫెడరేషనుకు అభినందనాలు తెలిపారు.

జిల్లా స్థాయి అధికార భాషా సమీక్షా సంఘ సమావేశం

అధికార భాషా జిల్లా స్థాయి సమీక్షా సంఘ ప్రథమ సమావేశం కందుకూరు రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో యీనెల 15 వ తేదీన జిల్లా కలెక్టర్ శ్రీ స్వామినాథన్ అధ్యక్షతన జరిగింది.

జిల్లా స్థాయిలో అధికార భాష అమలుకై జరిగిన కృషిని సమీక్షించారు.

జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ టి నారాయణరెడ్డి, యితర జిల్లా అధికారులు కందుకూరు మరియు కనిగిరి ఉపవిభాగాధికారులు పాల్గొన్నారు.

కుటుంబనియంత్రణ ఎగ్జిబిషన్

ఒంగోలు ప్రభుత్వ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ సూపరింటెండెంటు డా॥ వై వీరభద్రరావు జిల్లా కుటుంబ నియంత్రణ బ్యూరో ఏర్పాటు చేసిన "ఆరోగ్యకుటుంబ నియంత్రణ"పై ఎగ్జిబిషన్‌కు యీ నెల 16 న ప్రారంభోత్సవం చేశారు.

ప్రకాశం భవనం ఎదుటగా ప్రత్యేకంగా నిర్మించబడిన పెండాల్‌లో యీ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటుచేశారు. ఇందులో కుటుంబ నియంత్రణ పద్ధతులపై సాహిత్యంకూడా వుంటారు.

దీంతోపాటు "పైలైట్ బేసిస్ క్యాంపు"ను కూడా ఆస్పత్రిలో ప్రారంభించారు. దీనిని 15 రోజులపాటు నిర్వహిస్తారు.

జిల్లా అడిషనల్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా॥ శేషాద్రిరెడ్డి పర్యవేక్షణలో జరిగిన యీ కార్యక్రమంలో జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా॥ ఆర్. వి మహేంద్ర కూడా పాల్గొన్నారు.

భారత్-అమెరికా సంబంధాలు

"న్యూయార్క్ టైమ్స్" యింటర్వ్యూలో శ్రీ కేవల్ సింగ్ ఆశాభావం

న్యూయార్క్, సెప్టెంబరు 21

కొన్నిసార్లు అడ్డంకులేర్పడినా భారత-అమెరికాల సంబంధాలకు మంచి భవిష్యత్తు వుందని ఆశిస్తున్నట్లు అమెరికాలో భారత రాయబారిగా నియమితులైన శ్రీ కేవల్ సింగ్ చెప్పారు.

న్యూయార్క్ టైమ్స్ పత్రిక దిల్లీనిలేఖరి ఒక ఇంటర్వ్యూలో రెండుదేశాల మధ్య ప్రాతినిధ్యకరంగా ఏర్పడిన అంతరాలేవీ లేవు. రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగు పరచు కునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని శ్రీ కేవల్ సింగ్ అన్నారు. సంబంధాలను మెరుగు పరచుకోవడంలో చిన్న చిన్న సమస్యలను అడ్డంకులు కానీయరాదు అని ఆయన చెప్పారు.

గత కొద్ది సంవత్సరాలలో రెండు దేశాల మధ్య ఏర్పడిన విభేదాలను ప్రస్తావిస్తూ 1971 దశకంలో మా అలీన విధానం, ప్రపంచ శక్తుల సంపూర్ణతలపై మా విధానాలవల్ల అమెరికా పై ఖరీదల్ల మన సంబంధాలలో పొరపాటు అవగాహనలు బయలుదేరాయి 1971 భారత - పాక్ యుద్ధంలో పాకిస్తానుకు అనుకూలంగా అమెరికా వ్యవహరించింది అని ఆయన చెప్పారు.

అక్టోబర్ రెండవ వారంలో శ్రీ కేవల్ సింగ్ వాషింగ్టన్ చేరుకుంటారని భావించ బడుతోంది.

అమెరికా ప్రస్తుత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ న్యూఢిల్లీలో భారత పాంస్కృతిక సంబంధాల మండలి అధ్యక్ష పదవి స్వీకరించేందుకు అక్టోబర్ ప్రారంభంలో స్వదేశం తిరిగి వెళుతారు.

భారత్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటనకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానమిస్తూ గందుగోలాన్ని సృష్టించే శక్తుల చేతుల్లోనుండి శాంతి భద్రతలను కాపాడేందుకు తీసుకున్న ఈ నిర్ణయంవల్ల సర్వత్రా హర్షామోదాలు వ్యక్తమవుతున్నాయని శ్రీ కేవల్ సింగ్ చెప్పాడు.

లెబనాన్‌లో తిరిగి రక్తపాతం

బీరుట్, సెప్టెంబరు 21

లెబనాన్ సమస్య పరిష్కారానికి చేసిన మరో ప్రయత్నం విఫలం కావటంతో విన్న లెబనాన్ అంతటా తీవ్రమైన పోరాటం జరిగింది. గత 24 గంటలలో జరిగిన పోరాటాల్లో దాదాపు 150 మంది మరణించారని ఆస్పత్రివర్గాల అంచనాలద్వారా తెలుస్తున్నది.

బీరుట్‌లో గతరాత్రి జరిగినంతటి తీవ్ర పోరాటం ఇటీవలి రోజులలో జరగలేదని తెలుస్తున్నది.

లెబనాన్ సమస్య పరిష్కారానికి సిరియా పాలస్తీనా, లెబనాన్ మధ్య జరిగిన చర్చలు విఫలం అయిన అనంతరం ఈ ఘర్షణలు జరిగాయి.

రెండు బ్రిటన్ యుద్ధనౌకల ఢీ

హేగ్, సెప్టెంబరు 21

ఉత్తర హాలెండ్ సమీపంలో నాటో సైనిక విన్యాసాల సందర్భంగా రెండు బ్రిటన్ యుద్ధనౌకలు ఢీకొన్న పరిణామంగా ఇద్దరు నావికులు మరణించారు. మరో పది మంది జాడ తెలియడంలేదు. బ్రిటన్ నౌకదళానికి చెందిన మందుపాతర తొలగించే నౌక క్వాన్, మరో ఫ్రిగేట్ ఢీకొన్నాయి.

పాలస్తీనా సంస్థకు అణుశక్తి సంస్థ ఆహ్వానం

వియన్నా, సెప్టెంబరు 21

వియోడిజెనీరియోలో జరిగే అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ మహాసభ, పాలస్తీనా విముక్తిసంస్థ ప్రతినిధులనుఆహ్వానించింది.

కృష్ణాజిల్లా తెలుగు రచయితల మహాసభలు

మచిలీపట్నం, సెప్టెంబరు 14

మచిలీపట్నం పట్టణాన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా తెలుగు రచయితల చతుర్థ మహాసభలు నవంబరు 20, 21 వ తేదీల్లో మచిలీపట్నంలో జరుగుతాయి.

మహాసభల్లో వివిధ సాహిత్య సదస్సులు, ప్రతిపాదనల సమావేశం, ఏనోద విజ్ఞాన ప్రదర్శనలు, ప్రత్యేక పుస్తక ప్రదర్శన రచయితల ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. వివిధ సంఘాలలో సభ్యులుగావున్న కృష్ణాజిల్లాకు చెందిన రచయిత (త్రులు వారి చిరునామాలను రచనల వివరాలను, పొందాలను స్థానిక సాహితీ సమాఖ్య, 23 182 ఇన్యూ మునిసిపల్ క్వార్టర్స్, మచిలీపట్నంకు తెలియజేయవలసిందిగా సమాఖ్య ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి చేస్తున్నారు.

సోవియట్ అమెరికా సంబంధాల ప్రాధాన్యత

బ్రెజ్నెవ్ ఉద్ఘాటన

మాస్కో, సెప్టెంబరు 21

ప్రపంచ శాంతి పటిష్టం చేయటానికి, రెండు దేశాల ప్రజల పరస్పర ప్రయోజనాల దృష్ట్యా సోవియట్, అమెరికా సంబంధాల మెరుగుదల ప్రాధాన్యతను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్ మాస్కో చెప్పాడు.

సోవియట్‌లోని అమెరికా మాజీ రాయబారి జార్జిటెర్ హాటన్‌తో చర్చల సందర్భంగా ఆయన పైవిధంగా విన్న తెలిపారు. పరస్పరత్వం, పరస్పర లాభదాయకతలను ప్రాతిపదికపై అమెరికాతో సంబంధాల మెరుగుకు సోవియట్ యూనియన్ తన సూత్రబద్ధమయిన విధానాల ద్వారా కృషి జరుపుతుందన్నదని తెలిపారు.

రెండు దేశాల మధ్య జరిగిన ఒప్పందాలకు సోవియట్ కట్టుబడి వుందని బ్రెజ్నెవ్ చెప్పాడు.

పశ్చిమ భూమధ్యరేఖలో సోవియట్-అమెరికా సంబంధాలు మరింతగా మెరుగుపడగలవన్న ఆశాభావాన్ని హారిమన్ వ్యక్తం చేశారు.

స్వీడన్ ప్రభుత్వ రాజీనామా

స్టాక్‌హోం, సెప్టెంబరు 21

స్వీడన్‌లో ఆదివారంనాడు జరిగిన పార్లమెంటరీ ఎన్నికలలో అధికార పార్టీ అయిన సోషల్ డెమొక్రాట్ పార్టీ ఓడిపోయినందున ప్రధాని ఒలోఫ్ పామే తన ప్రభుత్వ రాజీనామాను దేశాధ్యక్షునికి విన్న అందజేశారు.

సోషల్ డెమొక్రాట్ పార్టీ 1932 నుండి స్వీడన్‌లో అధికారంలోవుంది. 1960 నుండి ప్రధాని పామే అధికారంలోవున్నారు.

ప్రభుత్వ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు అధ్యక్షులు తెలిపారు ఆయన ఎన్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడేదాకా అధికారంలో కొనసాగవలసిందిగా కోరారు.

సైకిళ్ళు దొంగిలించిన వ్యక్తులకు 5 వారాల శిక్ష

ఒంగోలులో

ఒంగోలు, సెప్టెంబరు 21

ఇక్కడి ప్రకాశం భవనంలో దొంగిలించబడిన ఎనిమిదిన్నరకు 2 టాన్ ఎస్.ఐ. శ్రీ డి శ్రీనివాసరెడ్డి, ఎ కోటేశ్వరరావు బాడు శివమ్యాల నుండి స్వాధీనపరచుకొని వారిని కోర్టు ముందు హాజరుపరచగా ఒంగోలు అదనపు జిల్లా మేజిస్ట్రేటు ఒక్కొక్కరికి 5 వారాలపాటు శిక్ష విధించారు.

సభలు-సమావేశాలు

ప్రకాశంజిల్లా మెరుకబడిన తరగతుల కార్మికుల కార్యకర్తల సమావేశం ఆదివారం 1 గంటకు ఒంగోలు ఆదివారం 10 గంటలకు ఒంగోలు లాజరస్ కళ్యాణ మండపంలో జరుగుతుంది.



ఆదివారంనాడు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కంచికచర్లలో ఆర్.టి.సి. బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చిత్రంలో శ్రీయుతులు కె.యల్. రావు (మాజీ కేంద్ర మంత్రి) వసంత నాగేశ్వరరావు (స్థానిక యం యల్.ఏ) మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రభృతులను చూడొచ్చు.

లఘుపరిశ్రమల అభివృద్ధి రేటు 11 శాతం పెరుగుదల

మంత్రి నారాయణస్వామి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 20

భారత దేశంలో లఘు పరిశ్రమల అభివృద్ధి రేటు 10 నుండి 11 శాతం వరకు పెరిగిందని, ఇది ఇంకా పెరిగే అవకాశం వుందని ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ వై. నారాయణస్వామి నేడిక్కడ తెలిపారు.

ఈ అభివృద్ధి కేవలం పరిమాణంలోనే కాకుండా, పరిశ్రమలను కూడా పెరిగిందని, తత్ఫలంగా జరిగిన అభివృద్ధిని వర్తమాన దశలలో ఆ పక్షిలో పరిశీలిస్తున్నాయని, ఈ దిశలో జరిపిన అనుభవాలను తెలుసుకోవడమన్నారని ఆయన అన్నారు.

పెద్ద ఇంజనీరింగ్, కెమికల్ ఇన్డస్ట్రీస్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో లఘు పరిశ్రమల ప్రముఖ పాత్ర నిర్వహించగలదని తెలిపారు.

అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలో లఘు పరిశ్రమల అభివృద్ధి అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, అయన పైవిధంగా తెలిపారు.

కరువు పథకంని వ్యయం రు.1.69 లక్షల బంగారంపనికి వెత

హార్లి, సెప్టెంబరు 21

అమ్మాపురం సమీపంలోని ఒక గ్రామం కరవు పథకంపని పట్టణాన్ని మూసివేయగా 1 10 లక్షల ఖర్చు చేసి 6 791 గ్రాముల బంగారాన్ని కేంద్ర ఎక్సైజ్, కస్టమ్స్ అధికార

ఓ జిమునిసిపల్ 1వ వార్డుపారిశుద్ధ్యానికై విజ్ఞప్తి

రాజమండ్రి సెప్టెంబరు 21

రాజమండ్రి 5 వ డివిజన్ వార్డులో రోడ్ నంబర్ 5 అధ్వాన్నంగా వుంది. ఈ వార్డులో పనిచేస్తున్న కార్మికులు ఉన్నారు. వార్డులో మొత్తం 15 వేల మంది ఉన్నారు. వారిని పరిశుభ్రంగా ఉంచేందుకు పెందలకే లేచి ముని సిపాలిటీ ప్రయత్నిస్తుంది. కనుక తప్పక చర్యలు తీసుకోవలసిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ విషయమై మున్సిపాలిటీ రోడ్ నెం. 5 పట్ల నిర్లక్ష్యత చూపిస్తోంది. ఇక్కడ ఒక బావిలోకి రక్తకణాలు ఉంది.

వర్షం వస్తే స్కూలుకు వెళ్లే పిల్లలు నానాబాధలకు గురి అవుతున్నారు. వర్షపు నీళ్లలో నుడి ముగిరి నీరు లోనికి రాకుండా చేయడానికి తూడు వరైన డ్రైనేజీలేదు. విద్యుత్ స్తంభాలున్నప్పటికీ వీధిలో బల్బులు వెలుగడంలేదు.

పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రారంభించి పట్టణంలో వార్డులోని యువకులు శ్రమదానం చెయ్యడానికి కూడా సిద్ధంగా వున్నారు.

కనుక తప్పక చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ అధికారుల వారులోని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. (వి. వి)

రాపులపాలెంలో బస్సుషెల్టర్లకై విజ్ఞప్తి

రావులపాలెం సెప్టెంబర్ 21

రావులపాలెంలో బస్సు షెల్టర్లు నిర్మించాలని కోరుతూ ఇటీవల జరిగిన కొత్తపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ సమావేశంలో తీర్మానించారు. శ్రీ కె. సురేంద్ర అధ్యక్షతన సమావేశం జరిగింది.

తాలూకాలోని పలు గ్రామంలో బాగా డిపోలద్వారా పన్నుం వసూలు చేస్తున్నారని, పంచాయితీ చేయించాలని తహసీల్దారును కోరుతూ తీర్మానించారు. జిల్లా యువజన నాయకులు శ్రీ ఎస్. వత్తిరెడ్డి పాల్గొన్నారు. దాక్ కార్మికుల్ శ్రీ ఎ. సత్యనారాయణరెడి ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. బంగార్రాజులు ప్రసంగించారు.

రోజుకు రెండు పరీక్షల నిర్ణయంపై పునఃపరిశీలన

—ప్రకాశంజిల్లా విద్యార్థి ఫెడరేషన్ విజ్ఞప్తి

ఒంగోలు, సెప్టెంబరు 20

10 వ తరగతి ప్రమోషన్ పరీక్షలకు విద్యార్థులకు సెప్టెంబరులో జరిగే వన్ టైం పరీక్షలను రోజుకు రెండుసార్లు జరపాలని విద్యాశాఖ నిర్ణయించడంవల్ల అసమ్మతి తెలియజేస్తూ ప్రకాశం జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షకార్యదర్శులు శ్రీ వి. ప్రసన్నకుమారి యు లక్ష్మణరాజులు ఒక ప్రకటన చేశారు.

పరీక్షలలో పడిపోతే విద్యార్థులను అవమానించడం విద్యార్థులలో తీవ్ర అసంతృప్తిని కల్గిస్తుందని అందువల్ల రోజుకు ఒక పరీక్ష జరిపాలని వారు కోరారు.

పొదిలి విద్యార్థి ఫెడరేషన్ సమావేశం

పొదిలి పట్టణ విద్యార్థి ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం యిటీవల శ్రీ ఖాదరీ బాషా అధ్యక్షతన జరిగింది.

జిల్లా సమితి అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ప్రసన్నకుమారి, లక్ష్మణరాజు, స్థానిక విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు శ్రీ రామణారావు, రజాక్ మాట్లాడారు.

మార్కాపురంలో

మార్కాపురంలో జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థి ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం స్కూలు ఎస్. పి. ఎల్ శ్రీ రవీంద్రదాస్ అధ్యక్షత జరిగింది. సమావేశానికి సుమారు 70 మంది హాజరయ్యారు.

జిల్లా నాయకులు శ్రీ లక్ష్మణరాజు శ్రీ యం. శ్రీనివాసులు కె. నాగార్జున సభలో మాట్లాడారు. హైస్కూల్ కు భవన వసతి కల్పించాలని తీర్మానం చేశారు.

కందుకూరులో

కందుకూరు పట్టణ విద్యార్థి ఫెడరేషన్ ఆనరల్ బాడీ సమావేశం యిటీవల శ్రీ రవీంద్రుడు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో శ్రీ లక్ష్మణరాజు శ్రీ ఎం. వి. వెంకటేశ్వర్లు శ్రీ వి. రామచంద్రరావు శ్రీ ఎ. వెంకటస్వామి. శ్రీ కె. నాగార్జున శ్రీ ఆర్. ప్రసాద్ ప్రభృతులు ప్రసంగించారు.

పట్టణ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షునిగా శ్రీ రవీంద్రుడు కార్యదర్శిగా శ్రీ ఆర్. వహీద్ కోశాధికారిగా కుమారి భారతి ఎన్నికయ్యారు.

కనిగిరిలో

కనిగిరి పట్టణ విద్యార్థి ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం యిటీవల శ్రీ శ్రీనివాసమూర్తి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి సుమారు 150 మంది విద్యార్థులు హాజరయ్యారు.

సమావేశంలో యం. లక్ష్మణరాజు, శ్రీ ఎ. వెంకటస్వామి, శ్రీ వి. రామచంద్రరావు, శ్రీ అబ్బూరి రావు, శ్రీ పి. హెచ్. రంగారావు శ్రీ టి. వి. యస్, ప్రసంగించారు.

అనంతరం శ్రీ వి. పిచ్చిరెడ్డి అధ్యక్షునిగా, శ్రీ డి. దేవరాజు కార్యదర్శిగా శ్రీ యస్. కె. మస్తాన్ సహాయ కార్యదర్శులుగా, శ్రీ యన్. యం. డి. గౌస్ సహాయ కార్యదర్శులుగా కుమారి కె. డి. జయ కుమారి కోశాధికారిగా ఎన్నికయ్యారు.

కనిగిరిలో త్రి గ్రేగారేజ్ నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానించింది.

హిందీ పండితుల శిక్షణా కోర్సుల్లో రిజర్వేషన్లు

నెల్లూరు జిల్లా విద్యార్థి ఫెడరేషన్ విజ్ఞప్తి

నెల్లూరు, సెప్టెంబరు 20

నెల్లూరు పట్టణ లోని ప్రభుత్వ శిక్షణ కళాశాలలో ఎస్టీయార్ హిందీ పండితులకు 80 సీట్లు ఉన్నాయి. తీసంవత్సరం వచ్చిన అడ్మిషన్లు 74 మాత్రమే వచ్చాయి. పరీక్ష ఇదే మొదటిసారి. మారిన ప్రశ్నాపత్రాలు తెలియవు. దరఖాస్తులు పెట్టిన వారిలో 53 మంది మాత్రమే హాజరయ్యారు. అందులో 19 మంది మాత్రమే ఇంటర్వ్యూలో ఎన్నికయ్యారు. ప్రస్తుతం 80 సీట్లు ఉన్న కళాశాలలో 39 మందితో నడుస్తోంది. షెడ్యూల్డు కులాల తక్కువ తరగతుల వారికి రిజర్వేషను లేదు. కనుక ప్రభుత్వం తగు చర్యలు చేపట్టి, రిజర్వేషన్ సౌకర్యం కల్గించాలని, అలా చేస్తే ఎక్కువ విద్యార్థులకు అవకాశం ఉంటుందని నెల్లూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది.

అలాగే అన్ని కళాశాలల్లో విద్యార్థులకు ఫీజు కన్సెషన్ వుంది. వి. ఆర్. కళాశాలలో మాత్రం ఈ సంవత్సరం అర్ధఫీజు కన్సెషన్ తిరస్కరిస్తున్నారు. పూర్తి ఫీజు కన్సెషన్ మంజూరయిన విద్యార్థులనుండి పూర్తి ఫీజు వసూలు చేస్తున్నారు. కావున విద్యార్థులకు తగు న్యాయం కలుగజెయ్యాలని కూడా విద్యార్థి ఫెడరేషను విజ్ఞప్తి చేస్తోంది.

చింతలపూడిలో కాస్వర్ణకార, విశ్వబ్రాహ్మణ సంఘాల మహాసభ

యర్రగుంటపల్లి, సెప్టెంబరు 20

పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి తాలూకా స్వర్ణకార, విశ్వబ్రాహ్మణ మహాసభలు ఇటీవల యర్రగుంటపల్లిలో జరిగాయి. జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షులు శ్రీ ఆర్. రంగయ్య అధ్యక్షత వహించారు.

రెండు సంఘాల నాయకులు శ్రీయుతులు కె. వెంకటేశ్వరరావు కె. సత్యనారాయణ, ఆర్. చిట్టబ్బాయి, పి. భోమేశ్వరరావు పి. వెంకటాచార్యులు, ఎస్. జె. పి. శాస్త్రిగారి, వై. మాధవాచార్యులు హాజరై ప్రసంగించారు.

తాలూకా స్వర్ణకార సంఘ అధ్యక్షులుగా శ్రీ ఎస్. పి. బ్రహ్మచారి, ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎల్. సత్యనారాయణ, వై. సిద్ధాయాచార్యులు, ప్రధాన కార్యదర్శిలుగా శ్రీ పి. రంగాచారి, కార్యదర్శులుగా పి. నరసింహాచారి టి. పి. శ్రీనివాచారి, కోశాధికారిగా వై. సూర్యప్రభాచారి, మరో 15 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీయుతులు డి. పి. బ్రహ్మచారి, కె. వణ్ణుకాచారి, కె. సత్యనారాయణ, పి. రామాచారి ఆర్. సుందరనాచారి డి. సత్యనారాయణ, ఎం. ప్రసాద్‌లు వరుసగా అధ్యక్ష ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు, కోశాధికారిగాను మరో 15 మందితో విశ్వబ్రాహ్మణ సంఘానికి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. (వి. వి.)

మెటుపల్లి తాలూకా విశ్వకర్మ కార్మిక సదస్సు

మెటుపల్లి, సెప్టెంబరు 20

కరీంనగర్ జిల్లా మెటుపల్లి తాలూకా విశ్వకర్మ కార్మికుల సదస్సు గతనెల 28వ తేదీన ఇక్కడ జరిగింది. సమావేశానికి శ్రీ టి. లింగయ్య అధ్యక్షత వహించారు.

దాదాపు 60 గ్రామాలనుండి 450 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

సదస్సులో శ్రీయుతులు గంగుల భూమయ్య (శ్రీపాద సర్వయ్య) కంబోజి లింగాధి జి. భూమయ్యలు ప్రసంగించారు.

అనంతరం గౌరవాధ్యక్షులుగా (శ్రీపాద) అధ్యక్షులుగా శ్రీ కంబోజి లింగాధి, ఉపాధ్యక్షులుగా శ్రీ గడ్డె కిషన్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ శ్రీపాద సర్వయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ గడిపెల్లి విశ్వయ్య కోశాధికారిగా శ్రీ దేవరాజు నారాయణలు మరో 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

మార్టేరు కలప కార్మిక సంఘ ఎన్నికలు

మార్టేరు, సెప్టెంబరు 16

పశ్చిమ గోదావరిజిల్లా మార్టేరు, నిడిగట్టు లో వి కలపఆడితల కార్మికసంఘ జనరల్‌బాడీ సమావేశం శ్రీ జమ్ము పైడియ్య అధ్యక్షతన యిటీవల జరిగింది.

శ్రీ షేక్ లాలీ సంఘ బలపరచు పరిరక్షణ చేసుకోవడంద్వారా కొత్త లు సాధించుకోవడంతోపాటు 24 గంటల కార్యక్రమం అమలు జరిపించాలన్నారు.

శ్రీ అల్లిపిల్లి సూర్యనారాయణ తమ సంఘంతోగాని, ఈ సంఘ కార్యక్రమాలతోగాని ఎలాంటి సంబంధంలేదని సమావేశం తీర్మానించింది.

అనంతరం శ్రీ మిత్తిరెడ్డి గడ్డియ అధ్యక్షులుగా, శ్రీ జామాడి నర్సన్న ఉపాధ్యక్షులుగా, శ్రీ షేక్ లాలీ కార్యదర్శిగా, శ్రీ కొండి రామలింగేశ్వరరావు సహాయ కార్యదర్శిగా, మరో 4 గురు కార్యవర్గ సభ్యులుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

మునిసిపల్ శానిటరీ మేస్త్రీల సంఘ ఎన్నికలు

ఏలూరు, సెప్టెంబరు 20

మునిసిపల్ శానిటరీ మేస్త్రీల కార్మిక సమావేశం శ్రీ రెడ్డి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. సభలో రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ కె. అప్పారావు ప్రసంగించారు.

శ్రీయుతులు ఎస్. టి. రత్నం, కె. వి. శేషగిరిరావు, జి. సత్యనారాయణమూర్తి, ఇ. వెంకయ్య, డి. వెంకటేశ్వరరావులు వరుసగా, అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారిగా ఎన్నికయ్యారు.

పేరుశనగనూనె ధర నిర్ణయం

నెల్లూరు, సెప్టెంబరు 20

నెల్లూరుజిల్లా పేరుశనగనూనె వ్యాపారులు మిల్లుల యజమానులు ఈనెల 4 వ తేదీన డి. ఆర్. ఓ. తో జరిపిన సమావేశంలో యీ క్రింది రేట్లకు నూనెను అమ్మేందుకు అంగీకరించారు.

జిల్లా వెలుపలనుండి దిగుమతి చేసుకున్న నూనెను కొనుగ 10 కిలోలు రు. 7 లకు, చిల్లరగా కిలో ఒకటికి రు. 6.50 లకు అమ్మటానికి అంగీకరించారు.

జిల్లాలో ఉత్పత్తి అయ్యే నూనె మరుగా 1 కిలో లు రు. 06 లకు చిల్లరగా కిలో ఒకటికి రు. 6.75 లకు అమ్మటానికి అంగీకరించారు.

యీ ధరలు యీ నెల 7 నుండి అమలులోకి వచ్చాయి.

మార్కెట్ ధరలు

విజయవాడ సెప్టెంబరు 21

విజయవాడ అసోసియేటెడ్ మార్కెటింగ్ డైరక్టర్ వారు అందజేసిన 20-9-76 నాటి రోజు ధరలు క్వింటాలు పరు వంటి కర్చులు. నష్టులు మినహా)

ధాన్యం

	సుమారు. అక్కుమ్	
విజయవాడ	100-00	85-00

బియ్యం

విజయవాడ	170-00	156-00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	140-00	200 00
రాజమండ్రి	145-00	190-00
గుంటూరు	147 00	220-00

	పెసలు	శనగలు
విజయవాడ	115 00	140 00
రాజమండ్రి	130 00	—
గుంటూరు	115-00	1 8-00

వేరుశెనగ

	వన్	మాడి
విజయవాడ	—	83-00
నందిగామ	2 7-50	750-00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	410-00	350 00

ధనియాలు

విజయవాడ	600-00

కొబ్బరికాయలు

	(1000) కొత్తది	పాతది
విజయవాడ	600-00	700-00
పాలకొల్లు	550-00	650-00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	235-00	201 00
తాడేపల్లిగూడెం	210-00	195 00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	358 00	336 00
కడప	—	308-00

మిర్చి

	1వ రకం	2 వ రకం
గుంటూరు	500-00	350 00

వత్తి

	పొగాకు	నల్లమి
ఎడోని	—	—

బొంబాయి

బంగారం (తులం) 10 గ్రాముల	542-0
వెండి ప్యూరిటీ (కిలో)	1280-00

రేడియో

గురువారం - సెప్టెంబరు 23

శక 1898 ఆశ్వీయుజ 1

హైదరాబాద్ (ఎ)

6-00 వందేమాతరం; 6-10 భక్తిరంజని. సంప్రదాయ కీర్తనలు 6-45 పొలంపనులు. 6.55 భజాంజలి; 7. 0 ప్రభాతవేళ; 8 30 ఎమ్ ఆనకీ పీతాంబరావు గానం, 12 05 ఎమ్ ఆనకీ పీతాంబరావు; గానం 12-40 కార్మికుల కార్యక్రమం: 1-00 ప్రభాతవేళ; 1 30 గ్రామీణ్; 5.30 సంస్కృత పరిచయం, 5-45 సంగీత సుధ టి. చౌడయ్య; వయోలిన్, 6 35 గ్రామసీమలు. 6-55 మాటా మంతీ 7-45 తీనాటి. సయం 8 00 నాటిక (కమ్యూనిస్టు పాండ్), 8.45 ఆనవద గేయాలు. పల్నాటి పులిబిడ్డ — ఏ రత్నం బృందం చే జరిగిన 9 30 జానపద నాటకం. 10 30 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి

విజయవాడ

6-00 వందేమాతరం 6 10 భక్తి రంజని దేశభక్తిగీతం. వెంకటాచలం మీ కీర్తనలు సమ్మతి గీతాలు, 6-45 నూత్న ముక్తావళి; 6-50 పొలం పనులు; 7-15 చైతన్య రథం. 7 45 భక్తిరంగిణి 8.30 షేక్ కె. సొందూసాహెబ్ - నాదస్వరం. 11 45 చిత్రతరంగిణి 12 05 షేక్ కె. సొందూసాహెబ్ - నాదస్వరం 12-40 కార్మికుల కార్యక్రమం 1 00 చిత్రతరంగిణి 1.20 పసిడిపందులు, 2.10 చిత్రతరంగిణి 3 30 సంస్కృత పరిచయం. 5.45 ఎమ్ ఎస్ సుబ్బులక్ష్మి. గానం. 6.30 యువవాణి. 7.15 సంగీత సుధ, పాల్టు, 7.45 హైదరాబాదు వలె, 8.00 తరీదు - నాటిక రచన: జానకీరావు. 8.30 పొన్నూ పొడ 9.30 తాతయ నాటకం 10.30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

405.4 మీ. 740 కి. హెర్ట్జ్

ప్రసారము 1

6.00 వందేమాతరం. ఉదోదయం 6.05 భక్తిరంజని - శ్రీ లక్ష్మీ నరసింహ కావలంబం, పొమ్మరాజు సీతారామదాసు కృతులు, పుష్పాంజలి భక్తిగీతాలు, 6.4 ప్రసార విశేషాలు; 6.45 సూత్రముక్తావళి 7 45 ఆదివ - హిందీ భక్తిగీతాలు

(7.11 ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము III

5.45 ఎమ్. టి. కిట్టన్న గానం 6.25 ప్రసార విశేషాలు 7 15 రసికీలలు 8-00 నాటిక 8 25 వర్తమానము. 9 30 తాతయ్య నాటకం, 10.30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె

ప్రసారము I

457.1 మీ 84.5 కి. హెర్ట్జ్

6.00 వందేమాతరం; సుప్రభాతం 6 05 కార్యక్రమ వివరణ. 6 10 భక్తిరంజని - వేణుపల్లి నారాయణాచార్యుల ఎస్ ఎస్ రాజేశ్వరుల కీర్తనలు 6.40 సుగమసంగీతాలు, 7.30 కర్ణాటక సంగీతం 8 30 చిత్రమంజరి వీరభద్రయ్య జ్యోతి, జేవనరంగాలు ఇదివరకు, ఉయ్యాల - జంపాల, మల్లీశ్వరి పంచాంగం. బొగ్గుడు

ప్రసారం - II

12 05 చిత్రహారి - కళాకారుడి కథనుండి 1.00 కర్ణాటక సంగీతం - ఆలమేలు వేంకటేశన్ - గానం

ప్రసారం - III

5.45 చదువర్యుత్తి - రక్షక సంబంధం పుణ్యస్త్రీ దొరికితేదొంగలు, 8 15 పుస్తక పరిచయం - కర్రా వెంకటసుబ్రహ్మణ్యం మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

డ్రా పలితములు

అందరికీ సంతోషకరమైన 30.9.54 జి. పి. రోకడ, [illegible] 1 గొప్పు గ్రూపు 6 వ డ్రా పలితములు తేది 12 9-76 న శ్రీ యుత ఎం. లక్ష్మీదేవి (Minister for Small Savings A. P. గారి ఆధ్వర్యములో పరంగల్ బాచ్ అధికారుల అధికారిక

మొదటి బహుమతి - రు 1000/ నెం. 6926

రెండవ బహుమతి రు 100/ నెం 5276

3 వ బహుమతులు రెండు రు 50/- నెం 0832, నెం 0620

వెల్లడ బహుమతులు 20 Each - . 20

నెం 7 30 2556 0621 4792 4711 3173 4338 2499 6939 0711 7278 7061 7297 2467, 6754 3430, 2632 2646 1957 1470

5 వ బహుమతులు 134 Each రు. 10/- నెం 66 మరియు 63 చివరి రెండు నెంబర్లు గల బహుమతి పొందినవి

ది 15 9.76 న "సువేగా" మూడవ డ్రాలో బహుమతి పొందిన నెంబరు 131

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము

విశాఖపట్టణం, తేది 4-9-1976

షార్టు టెండరు నోటీసు నెం. 6/7677

ఈ దిగువ పనులకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లో రిజిస్టరైన కంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు ఎస్. ఎస్ కాంట్రాక్టుపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, విశాఖపట్టణం వారికి నవంబరు 30 9 1976 వతేదీ సాయంత్రం 3 00 గంటలవరకు అందుకొనబడును పరిశీలించబడును. సాయంత్రం 3 30 గంటలకు తెరువబడును. పనులసమయాలు (ఆర్ & బి) రైల్వేలు. పురోగతి నమూనాలు మొదలైన జాబితాకెండెస్ కంట్రాక్టరు ఈ కార్పొరేషన్‌లో తమ పేర్లను నమోదు చేసుకొనవలెను పరిశుభ్రతకలిగి పని చేయుచున్న పరిశ్రమలు పెండ్లి తెరువు సమయమున పై దరఖాస్తులు లేక వారి అధికారము పొందిన ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడెదరు.

క్రమ సంఖ్య	పని పేరు	పనియొక్క సుమారు విలువ లక్షలలో	దరావత్తు సొమ్ము 1½% వంతున రి. రి.	దరావత్తు సొమ్ము 1% రి. రి.	పూర్తి చేయు కాలము	పెండరు డాక్యుమెంట్ల అరీదు
1	విశాఖపట్టణం బస్ స్టేషన్ కాంప్లెక్సు నుండి విశాఖపట్టణమునందలి కొత్త డిపోవరకు మట్టిని తోలి వెయుట	రు. 0 55	రు. 825	రు. 550	1 నెల	రు 10 50
2	రైల్వే స్టేషన్ నుండి సెక్షన్ స్టోర్సునకు లేక ఎద్దైనా సెక్షన్ స్టోర్సునుండి బాగు పడ్డ మరియు జనరేయిక్క ఎద్దైనా సెక్షన్ స్టోర్సు నిమిత్తము సరాణా చేయుట	—	2000	—	1 నం.	10 50
3	రైల్వే స్టేషన్ నుండి సెక్షన్ స్టోర్సునకు లేక విశాఖ పి. ఇ. డి. జనరేయిక్క ఎద్దైనా సెక్షన్ స్టోర్సునుండి మరియెద్దైనా సెక్షన్ స్టోర్సునకు ఎ. సి. ప్రాడక్టులను చేర వేయుట	—	2000	—	1 నం	10 50
4	రాజమండ్రి యందు టి టి ని పేవుట ఆచంటపురం డిపో నందుకొన్ని బకములను దిద్దుచుట	1.20	1800	1200	6 నెలలు	10 50
5	తుపలోని జాతీయ రహదారులలో '60/30' నెంబరుగల మైలురాళ్లను పెట్టుట విర్మించుట మరియు యాదును అభివృద్ధి పరచుట	0 41	615	410	2 నెలలు	10 50
7	రాజమండ్రిలో బస్ స్టేషన్‌లో 4'-0" ఎత్తు పహారీగోడను నిర్మించుట	0 40	600	400	3 నెలలు	10 50

పై పేర్కొన్న డాక్యుమెంట్ల నకలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, విశాఖపట్టణం వారి పేర పెండరు డాక్యుమెంట్ల ఖరీదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోని ఎదైనా బ్రాంచినందు చెల్లించి పొందిన సదరు రసీదును పెండరు డాక్యుమెంట్ల నకలుయొక్క ఖరీదును జతపరచి ఈ దిగువ తెలిపిన తేదీకి మించకుండా చేరునట్లు పంపవలెను పెండరు డాక్యుమెంట్ల ఖరీదు జతపరచని లేక ఈ దిగువ తెలిపిన తేదీ తరువాత అందుకొన్న టెండరు దరఖాస్తులు విచారింపబడవలవు పెండరు డాక్యుమెంట్లు స్వయముగాను లేక వారి అధికారము పొందిన ఏజంట్లద్వారా పొందవచ్చును.

1 పై పేర్కొన్న షెడ్యూల్సు పోస్టుద్వారా పంపబడవు
2 ఎట్టి ఎస్టిమేటులను పెండరు డాక్యుమెంట్లఖరీదు తీసివేయబడదు
3 ఎట్టి కారణములు తెలుపకే ఏదైనా లేక అన్ని పెండర్లను పాక్షికముగాలేక పూర్తిగా నిరాకరించు లేక పెండర్లను వాయిదావేయు అధికారమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ విశాఖపట్టణంవారు రిజర్వు చేసుకొనియున్నారు
4 పెండర్ దారులు అడ్వాన్సును క్లియరెన్సు సర్టిఫికేట్‌ను పెండరునకు జతపరచవలెను
5 అయా పనులకు సంబంధించిన పారులు వతీరార్థం ఈ దిగువ సంతకం దారు (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు) వద్ద లభించగలవు.
6. అన్ని పనులకు దరఖాస్తులు 24.9 76 వ తేదీ సాయంత్రం 4 00 గంటలకు లేక అంతకు ముందుగా చేరవలెను
7 పనియొక్క అన్ని అంశములకు పెండరు షెడ్యూల్సు 25 9 76 నుండి 29.9.76 వ తేదీవరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, విశాఖపట్టణంవారిచే తారు చేయబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, విశాఖపట్టణం.

ఓటర్లకు రెడ్లగా M.G.R. నటించిన

పబ్లిసిటీ కంట్రోల్

ప్రేమా-ధర్మమా

సెప్టెంబర్ 24 ఉదయం ఆటలో

విడుదలైన అన్నికేంద్రాలలో ఎవరూ ఊహించని అత్యధిక ప్రజాదరణ!

సాహస ప్రజాదర్శకుడు భయంకరమైన కొల్లేరు ప్రాంతంలో నిర్మించిన సంచలన రంగుల వెల్లువ!!

యన్.వి.మహేశ్ సమర్పణలో...

కొల్లేటికాపురం

2 వ వారం.

దర్శకత్వం: తిలక్



విజయవాడ	—	శ్రీ లక్ష్మీ టాకీస్
గుంటూరు	—	శ్రీ సంస్కృతి పిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం	—	సినిరంగ్ థియేటర్
కాకినాడ	—	లక్సెంట్ (ఏ.సి.)
రాజమండ్రి	—	స్వామి టాకీస్
ఏలూరు	—	విశ్వశాంతి థియేటర్
భీమవరం	—	వెంకట్రామా టాకీస్
విజయనగరం	—	మిసిర్వా టాకీస్
మచిలీపట్నం	—	[illegible] పిక్చర్ ప్యాలెస్
గుడివాడ	—	శ్రీ గంగామహల్
అమలాపురం	—	వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్
ఒంగోలు	—	శ్రీ లక్ష్మీ సూపర్ డీలక్స్
నెల్లూరు	—	మాధవ్ థియేటర్
హైదరాబాదు	—	ప్రభాత్
హైదరాబాదు	—	మీనా
పికింద్రాబాదు	—	అంజలి
బాలాసిగర్	—	శోభనా
వరంగల్	—	దుర్గాకళామందిర్
ఖమ్మం	—	సుందర్ మహాల్
తిరుపతి	—	జ్యోతి టాకీస్
చిత్తూరు	—	ఎం.ఎస్.ఆర్. మూవీలాండ్
మదనపల్లి	—	మల్లిభార్జున టాకీస్
కడప	—	లక్సర సిక్చర్ ప్యాలెస్
కర్నూలు	—	అలంకార్ థియేటర్
బళ్లారి	—	సంగం థియేటర్
అనంతపూర్	—	నీలం థియేటర్
తెనాలి	—	అలంకార్ థియేటర్
పాలకొల్లు	—	గజలక్ష్మి ప్యాలెస్

నిర్మాతలు: గుమ్మడి శ్రీమన్నారాయణ, కొల్లిపరవృష్ణారావు, కె. జయప్రకాష్

శ్రీస్టుడియోస్

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : పి. రామచారి, ముద్రణ విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004, R. No. 1138/57